



# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 25-02-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 163 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### ప్రజాధనం దుర్వినియోగం

## ఆమోదయోగ్యం కాదు



**ఆర్థిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**పీఎన్‌బీ కుంభకోణంపై మౌనం వీడిన ప్రధాని!**

న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) కుంభకోణంపై భారత ప్రధాని నరేంద్రమోదీ మౌనాన్ని వీడారు. పీఎన్‌బీ సహా పలు బ్యాంకులను మోసం చేసి వజ్రాల వ్యాపారి నీరవ్‌మోదీ విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. మొత్తం కుంభకోణం విలువ రూ.11,400 కోట్లని సీబీఐ అధికారులు లెక్కతేల్చారు. ఈ నేపథ్యంలో ఈ మొత్తం వ్యవహారంపై మోదీ తరువాయి 2లో

## సామాన్యుడికి చేరువలో సాంకేతికత

### సీఐఐ భాగస్వామ్య సదస్సులో గౌతం ఆదానీ



విశాఖపట్నం: గుజరాతీలు పెట్టుబడిదారులుగా, వ్యాపార వేత్తలుగా పేరు గడించారని, ఇప్పుడా స్థానాన్ని తెలుగువారు ఆక్రమించేలా ఉన్నారని ఆదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతం ఆదానీ అన్నారు. తెలుగు ప్రజలను ఈ విధంగా తీర్చిదిద్దడంలో సీఎం చంద్రబాబు కృషి ఎంతో ఉందని కొనియాడారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక తరువాయి 7లో

### పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్

## గమ్యస్థానం





- గ్లోబల్ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి
- సిఐఐ భాగస్వామ్య సదస్సు 2018లో తొలిరోజు కుదిరిన మొత్తం ఒప్పందాలు 77
- ఆటోమోటీవ్ రంగంలో 14, టూరిజంలో 56, పరిశ్రమల రంగంలో 4, మార్క్స్‌లో 3 ఒప్పందాలు పరస్పరం కుదుర్చుకున్నారు.
- పెట్టుబడుల విలువ రూ.31,546 కోట్లు.
- 98,291మందికి ఉద్యోగ ఉపాథి అవకాశాలు.

విశాఖపట్నం: నగరంలో ఎపిఐఐసి గ్రౌండ్స్‌లో సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభించారు. మూడు రోజులపాటు జరిగే సదస్సుకు పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రగతిశీలమైన సంస్కరణలు, సమర్థ పాలనతో అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారత్, ఆంధ్రప్రదేశ్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు గ్లోబల్ ఇన్‌వెస్టర్లు విశ్వాసంతో ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న డీమోనటిరైజేషన్ గొప్ప నిర్ణయమని అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో సాంకేతికతతో అభివృద్ధి సాధించాలని ప్రగతి పథంలో ముందుకుసాగాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు, ఆటోరంగాలు, సోలార్ పరిశ్రమల స్థాపనకు వివిధ దేశాల ప్రతినిధులతో వివిధ ఒప్పందాలు కుదుర్చుకుని ఏపీని ముందుకు తీసుకువెళుతున్న విధానాన్ని స్వాగతించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భాగస్వామ్య సదస్సుకు దేశ, విదేశీ ప్రతినిధులు రావడం ఎంతో గర్వకారణమన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇది అనువైన సమయమని సీఎం అన్నారు. ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్నాయని డెలిగేట్స్‌కు తెలియజేశారు. దీంతో డెలిగేట్స్ రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ఈ సభ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి వెంకయ్య, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు సురేష్‌ప్రభు, అశోక్‌గజపతిరాజు, 40 దేశాలకు చెందిన 2 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సదస్సు జరగనుంది. ఈ సదస్సులో 11 అంశాలపై ప్లీనరీ సెషన్లు జరుగుతున్నాయి. అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భాగస్వామ్య సదస్సు ప్రాంగణానికి చేరుకోగానే పలువురు మంత్రులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విదేశీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు భేటీ అయ్యారు. భాగస్వామ్య తరువాయి 7





## ఏడేళ్లుగా మోసాన్ని ఎందుకు గుర్తించలేదు?



దిల్లీ: ఏడేళ్ల నుంచి ఒక బ్యాంకు శాఖ్లో మోసం జరుగుతుంటే ఎందుకని గుర్తించలేకపోయారని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) అధికారులను ప్రశ్నించారు. రూ.11,400కోట్ల కుంభకోణం గురించి ఆయన మరోసారి మాట్లాడారు. పీఎన్‌బీలో జరిగిన మోసాన్ని గుర్తించడంలో బ్యాంకింగ్ నియంత్రణదారులు విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు.

ఈటీ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పీఎన్‌బీ కుంభకోణం గురించి ప్రస్తావించారు. బ్యాంక్‌లో మోసం జరుగుతుంటే కనీసం ఒక్క ఉద్యోగి కూడా హెచ్చరించలేదు. ఆడిటర్లు మొక్కుబడిగా తమ విధులు నిర్వర్తించినట్లు తెలుస్తోంది. బ్యాంకింగ్ మేనేజ్‌మెంట్ దీనిపై దృష్టి సారించకపోవడం ఆందోళనకు గురి చేస్తోంది తరువాయి 2లో

### బిజెపి నేతలపై

## వ్యక్తిగత విమర్శలొద్దు



అమరావతి: ఏపీ ప్రయోజనాలే ప్రధాన అజెండాగా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతలను ఆదేశించారు. శనివారం టీడీపీ ముఖ్యనేతలతో సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ బీజేపీ నేతలపై వ్యక్తిగత విమర్శలు చేయొద్దని సూచించారు. ఏపీని ప్రత్యేకంగా చూస్తానన్న కేంద్రం తన మాటను నిలబెట్టుకోలేకపోవడం వల్లే పోరాటం చేస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు.

అలాగే బీజేపీ కర్నూలు డిక్లరేషన్ అంశంపైనా చంద్రబాబు స్పందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తరువాయి 2లో

## న్యాయమూర్తుల నియామకాలకు సిఫారసు

న్యూఢిల్లీ : హైకోర్టులకు కొత్త న్యాయమూర్తులు రాబోతున్నారు. అలహాబాద్, రాజస్థాన్, కేరళ, గుజరాత్, బోంబే హైకోర్టులకు శాశ్వత ప్రాతిపదికన న్యాయమూర్తుల నియామకానికి అభ్యర్థులను సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. మొత్తం 37 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది.

కొలీజియం ఆమోదించిన ఓ తీర్మానంలో తమకు కొందరు అభ్యర్థులపై ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో పసలేదని తాము నిర్ధారించామని పేర్కొంది. కొలీజియం గురువారం ఈ సిఫారసులను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసింది. ఈ కొలీజియంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగోయ్ ఉన్నారు.

శాశ్వత న్యాయమూర్తులుగా నియామకం కోసం కొలీజియం సిఫారసు చేసిన తరువాయి 2లో

## భాగస్వామ్య సదస్సులో ఇన్వెస్ట్‌మెంట్ ఫెసిలిటేషన్ డెస్క్ ఏర్పాటు

### పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పర్యవేక్షణ

### నిర్ణీత వ్యవధిలో పరిశ్రమల స్థాపన

విశాఖపట్నం: భాగస్వామ్య సదస్సు 2018లో ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ కమిషనరేట్ ఇన్వెస్ట్ మెంట్ ఫెసిలిటేషన్ డెస్క్ ను ఏర్పాటు చేసింది.

శనివారం నుంచి మొదలవుతున్న భాగస్వామ్య సదస్సులో ఈ డెస్క్ పెట్టుబడిదారులకు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడి పెట్టడం ఎంత లాభదాయకమో చెప్పడంతో పాటు ఎంత సరళంగా పెట్టుబడి పెట్టే విధానం ఉందో కూడా చెబుతుంది.

గౌరవనీయ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సూచనతో ఏర్పాటు చేసిన ఈ డెస్క్ నేరుగా పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ జైన్ పర్యవేక్షణలో పని చేస్తుంది. నాలెడ్జ్ పార్టనర్ కేపీఎంజీ సంస్థ సభ్యులతో పాటు పరిశ్రమల శాఖలో జాయింట్ డైరక్టర్ స్థాయి అధికారులు తమ సిబ్బందితో కలిసి ఉండి పెట్టుబడిదారులను డెస్క్ దగ్గరకు తీసుకురావడం, వారికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ఎంత లాభదాయకమో, సరళమో చెబుతారు.

దరఖాస్తు చేసుకునే విధివిధానాలు, ప్రోత్సాహకాలు వివరిస్తారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మద్య తరహా (ఎంఎస్‌ఎంఈ) పారిశ్రామిక వేత్తలకు ఈ డెస్క్ బాగా వెసులుబాటుగా ఉండేలా ఇక్కడి కార్యకలాపాలు ఉంటాయి. సూక్ష్మ పరిశ్రమల నుంచి మెగా పరిశ్రామికవేత్తల వరకూ అందరికీ ఇక్కడ సమాచారం ఇవ్వడం, వారిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రోత్సహించడం ఇక్కడి అధికారులు చేస్తారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో కష్టనష్టాలు ఇక గతమని, ఇప్పుడు రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టే విధానం సరళమయిందని చెబుతారు, తెలియజేస్తారు

ముఖ్యంగా అన్ని అవసరమైన డాక్యుమెంట్లు ఉంటే ఏ ఆఫీసుకు పారిశ్రామిక వేత్తలు సందర్శించకుండానే అనుమతులు వచ్చే విధానాన్ని ఇక్కడి అధికారులు వివరిస్తారు.

పారిశ్రామిక వేత్తలు దరఖాస్తు చేసుకోవాల్సిన సింగిల్ డెస్క్ పోర్టల్ గురించి పెట్టుబడిదారులకు వివరించి వారికి పెట్టుబడులు పెట్టడానికి అనుమతులు రావడం ఎంత సరళమో తెలుపుతారు. ఎస్డీపీని సమన్వయం చేసే సింగిల్ డెస్క్ బ్యూరో (ఎస్డీబీ) మొత్తం 20 ప్రభుత్వ శాఖలను కూడా సమన్వయం చేస్తుంది. తద్వారా ఆయా శాఖలు పరిశ్రమల స్థాపనకు అనుమతిని నిర్ణిత వ్యవధిలో ఇవ్వడానికి దోహదం చేస్తుంది.




# రూ.10కోట్లతో కాపు సామాజిక భవనం

**- బీసీలుగా రిజర్వేషన్లు కల్పించేందుకు పూర్తిస్థాయిలో కృషి**
**- ఘనంగా నేవల్ డాక్‌యార్డు కెటిబి అసోసియేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన**
**- రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం: నగరంలో రూ.10కోట్లతో కాపు సామాజిక భవనం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే అవసర మైన స్థలాన్ని సేకరించే ప్రయత్నంలో వున్నా మన్నారు. శనివారం కాకానినగర్‌లో నేవల్ డాక్‌యార్డు కెటిబి అసోసియేషన్ నూతనంగా నిర్మించనున్న భవనానికి మంత్రి గంటా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ నగరంలో నిర్మించబోయే ఈ సామాజిక భవనంలో సమస్త సదుపాయాలు కల్పిస్తా మన్నారు. కాపులను బీసీల్లో చేర్పించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని, వీలైనంత త్వరలో కాపులకు బీసీలుగా రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.






గౌరవ అతిధులుగా హాజరైన అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ్యులు గణబాబు, పంచకర్ల రమేష్‌బాబులు మాట్లాడుతూ డాక్‌యార్డు ఉద్యోగుల కృషిని అభినందించారు. ఈ భవనం నిర్మాణానికి తమ వంతు చేయూతనందిస్తామన్నారు. డాక్‌యార్డు కెటిబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉద్యోగులంతా ముందుకు రావడం వల్లే ఈ కార్యక్రమం చేపట్టడానికి నడుం బిగించామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షునిగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే కెటిబి అసోసియేషన్ తన సంపూర్ణ సహకార మందిస్తామన్నారు. కెటిబి అసోసియేషన్ అధ్యక్షుడు బి.చిరంజీవి, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, మాజీ అధ్యక్షుడు ప్రకాశరావు తదితరులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి నగరం నలుమూలల నుంచి అనేకమంది కాపు, తెలగ, బలిజ సంఘాలకు చెందిన ప్రతినిధులంతా పాల్గొన్నారు.

## ఫార్మశీ వృత్తి నిపుణులకు మేనేజ్‌మెంట్ నైపుణ్యత

### గీతం ఫార్మాఫెస్ట్ లో ప్రో వైస్ ఛాన్సలర్



సాగర్‌నగర్ : ఫార్మశీ రంగంలో వృత్తి నిపుణులకు మేనేజ్‌మెంట్ నైపుణ్యాన్ని జోడించడం ద్వారా రానున్న కాలంలో అవకాశాలు మెరుగు పడతాయని గీతం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ఆధ్వర్యంలో జరిగిన ఫార్మా ఫెస్ట్‌ను ఆయిన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. విశాఖ లో ఫార్మాసిటీ ద్వారా యువతకు ఉజ్వలభవిష్యత్తు ఉందన్నారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్,లారస్ ల్యాబ్ వంటి సంస్థలు గీతంలో అనుబంధాన్ని కలిగే ఉన్నాయన్నారు. దివిస్ ల్యాబ్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎమ్.ఎస్.ఎన్. రావు మాట్లాడుతూ ఫార్మశీ రంగంలో వృత్తి నిపుణతతో పాటు విలువలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ డైరక్టర్ డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో 20 వేల ఔషధ పరిశ్రమలు ఉన్నాయని,వీటిలో 200 కంపెనీలు ఎఫ్‌డిఎ అనుమతులు కలిగి ఉన్నాయన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి ఔషధి రంగంలో చేపడుతున్న అద్యాయినాలను వివరించారు

**ఆకట్టుకున్న సాంస్కృతిక ఉత్సవం**

ఈ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఔషధ పరిశ్రమ రంగంలో వస్తున్న మార్పులపై క్విజ్ పోటీలను, పరిశోధనల పట్ల ఆసక్తిని పెంచే పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను, చర్చాగోష్ఠిలను నిర్వహించారు.

ముగింపు సధస్సు కు గీతం రిజిస్ట్రార్ ఎమ్.పోతరాజు ముఖ్య ఆతిధిగా హజరై విద్యార్థులను అభినందించారు. సాయంత్రం విశ్వవిద్యాలయం ఆవరణలోని బాలయోగి కళా ప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక వేడుకలలో గీతం ఫార్మశీ విద్యార్థులు శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలతో, బృందగానాలతో అలరించారు. ప్రముఖ చలనచిత్ర గాయని మాలవిక, గాయకుడు ధనుంజయి ఈ ఉత్సవాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తాను పాడిన తెలుగు చలన చిత్రాలలోని గీతాలను ఆలపించి విద్యార్థులను ఉర్రూత లూగించారు.

## దళిత యువకునిపై దాడికి నిరసనగా ధర్నా

కాకినాడ : ఇటీవల మామిడి కుదురు మండలం మకటపల్లి గ్రామంలో దళిత యువకునిపై జరిగిన దాడిలో గాయపడ్డ దళితయువకునికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూనిరసిస్తూ సమతా సైనిక్‌దళ్ ,మాల మహానాడు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శనలు జరిగాయి ఈ సందర్భంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కలవల కృష్ణమూర్తి(గాంధీ) మాట్లాడుతూ అగ్రవర్ణాల దరహంకారానికి దాడికి గురైన దళిత యువకుడు శ్రీరామ దుర్గ ప్రసాద్‌కు న్యాయం చేయాలన్నారు.

## ఘనంగా సాయిగణపతి 'ఇఇఇ విద్యార్థుల ఫేర్‌వెల్'



విశాఖపట్నం: ఆనందపురం మండలం గిడిజాలలోని సాయిగణపతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు వారి జూనియర్స్ ఫేర్‌వెల్ పార్టీ ఇచ్చారు. కంచరపాలెం వద్ద గల కేరళ కళాసమితి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఫేర్‌వెల్ కార్యక్రమం ఆద్యంతం హుషారుగా సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వి. జోషువా జయ ప్రసాద్ ఫైనలియర్ విద్యార్థులకు ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత గల ఉద్యోగావకాశాలు, కెరీర్‌కు సంబంధించి సమాచారము, పై చదువులకై గల అవకాశాలను వివరించారు. అలాగే ఇఇఇ విభాగ అధ్యాపకులు ఫైనలియర్ విద్యార్థులకు భవిష్యత్తుపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి. జోషువా జయ ప్రసాద్, ఇఇఇ విభాగ అధ్యాపకులు పి.జానీఖాన్, గణేశ్వరి, గాయత్రి, జీవన్, కిషోర్, సుశీల సహా ఇఇఇ బ్రాంచ్ అన్ని సంవత్సరాల విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం



విశాఖపట్నం: విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు వాసుపల్లి గణేష్‌కుమార్, రూరల్ జిల్లా పౌర అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి మరియు బడ్జెట్‌లో అన్యాయం చేసినందుకు నిరసనగా తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హోం శాఖామాత్యులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రివర్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రాన్ని ఆదుకోకుండా రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వంతో పోరాడి రాష్ట్రానికి కావలసిన నిధులను సమీకరించుకోవడంలో సఫలీకృతులమవ్వాలని, రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దళిత తేజం- తెలుగుదేశం కార్యక్రమంలో పార్టీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పరిధిలో రాష్ట్ర మంత్రివర్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు డా.ఎంవివిఎస్.మూర్తి, పప్పల చలపతిరావు, పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, డొక్కా మాణిక్యవరప్రసాద్, బండారు సత్యన్నారాయణమూర్తి, వెలగపూడి రామకృష్ణబాబు, పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యన్నారాయణ, వంగలపూడి అనిత, పిజివిఆర్.నాయుడు, కిడారి సర్వేశ్వరరావు, లాలం భవాని భాస్కర్, సిహెచ్.వి.పట్టాభిరామ్, బుద్దా నాగజగదీశ్వరరావు, గవిరెడ్డి రామానాయుడు, ఎస్ఎ.రెహమాన్, గంటెల సుమన, గండి బాబ్జి, యు.వి.సుకుమార్ వర్మ, పీలా శ్రీనివాసరావు, ఎం.మణికుమారి, ఎం.వి.వి.ప్రసాద్, బొర్రా నాగరాజు, రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రజాధనం దుర్వినియోగం ఆమోదయోగ్యం కాదు

మాట్లాడారు. ఆర్థిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజాధనం దుర్వినియోగం చేయటం ఎంత మాత్రమూ ఆమోద యోగ్యం కాదని హెచ్చరించారు. ఆర్థిక మోసాలకు పాల్పడేవారిపై ఈ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది. ఇది సుస్పష్టం. అలాంటి వారిపై చర్యలు కొనసాగుతాయి అని ఎకనామిక్స్ టైమ్స్ నిర్వహించిన గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ వేదికగా స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకోవడాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని పేర్కొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)కి చెందిన ముంబయిలోని ఒక శాఖలో 1.77 బిలియన్ డాలర్ల (సుమారు రూ.11,400 కోట్ల) మేర మోసం వెలుగుచూసింది. అత్యంత సంపన్నుడైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, మరో ఆభరణాల కంపెనీ ఈ మేరకు మోసపూరిత లావాదేవీలకు పాల్పడినట్లు బ్యాంకు వర్గాలు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి ఫిర్యాదు చేశాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖులు ధరించే ఆభరణాలను సమకూర్చే ఈ వ్యాపారిపై రూ.280 కోట్ల మోసానికి సంబంధించి ఈ నెల 5న పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచే అందిన ఒక ఫిర్యాదుపై విచారణ కొనసాగుతోంది. పీఎన్‌బీఐ అధికారులు జారీ చేసిన లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్‌ఒయూ)ల ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్‌లు నీరవ్ మోదీకి రుణాలు మంజూరు చేశాయి. గతకొంతకాలంగా వడ్డీతో పాటు అసలు కూడా కట్టకుండా ఈ ఏడాది జనవరిలో నీరవ్‌మోదీ విదేశాలకు పారిపోయారు. మరోపక్క నీరవ్‌మోదీకి సంబంధించిన ఇళ్లు, స్థిర, చరాస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సీజ్ చేసింది.

## ఏడేళ్లుగా మోసాన్ని ఎందుకు గుర్తించలేదు?

అని జైట్లీ అభిప్రాయపడ్డారు. ఏడేళ్లుగా బ్యాంక్‌లో మోసం జరుగుతుంటే.. ఆడిటర్లు ఎందుకని గుర్తించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వాళ్లను ప్రభుత్వం ఎంతమాత్రం విడిచిపెట్టబోదని.. వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తుందని మరోసారి పునరుద్ఘాటించారు. మోసాలు జరగకుండా ఎప్పటికప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. బ్యాంకులకు రుణాలు ఎగవేసే వారిని కఠినంగా శిక్షించేందుకు అవసరమైతే చట్టంలో కొన్ని మార్పులు చేసేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ దాదాపు రూ.11,400కోట్ల మేర మోసానికి పాల్పడిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసును సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు విచారిస్తున్నారు.

## బిజెపి నేతలపై వ్యక్తిగత విమర్శలొద్దు

రాయలసీమను అభివృద్ధి చేశామన్నారు. తానూ రాయలసీమ బిడ్డనేనని విమర్శించేవారు గుర్తించుకోవాలని ఆయన అన్నారు. కనీవినీ ఎరుగనిరీతిలో రాయలసీమకు నీళ్లందించామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. రాయలసీమ పేరుతో బీజేపీ నాటకాలాడుతోందని మండిపడ్డారు. బీజేపీ నేతలకు రాయలసీమ ఇప్పుడు గుర్తొచ్చిందా అని నిలదీశారు. కర్నూలులో సుప్రీంకోర్ట్ బెంచ్, అమరావతిలో దేశ రెండో రాజధాని ఏర్పాటు చేస్తే బీజేపీ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. విభజన హామీల అమలు విషయంలో కేంద్రంపై ఒత్తిడి, నేతలు అనుసరించాల్సిన వైఖరిపై సమావేశంలో నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## న్యాయమూర్తుల నియామకాలకు సిఫారసు

అభ్యర్థుల్లో గుజరాత్ హైకోర్టుకు డాక్టర్ కే జే థాకర్, ఆర్ పీ ధోలారియా, అశుతోష్ జే శాస్త్రి, బిరేన్ ఏ వైష్ణవ్, అల్పేష్ వై కోగ్జే, అరవింద్ సింగ్ ఐ సుపేహియా, బీ ఎన్ కారియా ఉన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి దంతవైద్యుల క్రీడోత్సవాలు

కాకినాడ, ఫిబ్రవరి 24 : ఇండియన్ డెంటల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు ఆదివారం (25) నాడు స్థానిక జిల్లా క్రీడామండలి ప్రాంగణంలో జరుగుతోందని ఇండయన్ డెంటల్ అసోసియేషన్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్షులు డా.రఘురామ్ తెలిపారు. క్రీడా నిర్వహణ నిమిత్తం శనివారం స్పోర్ట్స్ కన్వీనర్ ప్రసన్నకుమార్, ఉపాధ్యక్షులు డా. అడ్డాల సత్యన్నారాయణతో కలిసి గ్రౌండ్‌ను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సహకారంతో రాష్ట్రస్థాయి మూడవ క్రీడోత్సవాలు కాకినాడలో నిర్వహించబడుతోందన్నారు. ఈ పోటీలకు 13జిల్లాల నుండి 200మంది క్రీడాకారులు పాల్గుంటున్నారని చెప్పారు. ఈ పోటీలలో పురుష విభాగంనందు క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారమ్స్, అథలెటిక్స్ విభాగంలో జావలిన్, 100 మీటర్స్ రన్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, మహిళల విభాగంలో టెన్నీకాయిట్, షెటిల్, త్రోబాల్, అథలెటిక్స్ విభాగంలో నిర్వహించబడుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన దంతవైద్యుల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఈ వేడుకలను ఆదివారం ఉదయం 9.30కి॥ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హెూమ్‌శాఖామాత్యులు చిన్నరాజప్ప లాంఛనంగా ప్రారంబించగా రాష్ట్ర అద్యక్షులు డా॥సుధాకర్ రాజు, ప్రధాన కార్యదర్శి డా. అజయ్ బెనర్జీలు పాల్గొంటున్నారని డా. రఘురామ్ వివరించారు.

క్రీడాప్రాంగణంలో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగిందని ముగింపు ఉత్సవాలలో విజేతలకు బహుమతులను ఆంధ్రప్రదేశ్ డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. కె. బాబ్జి, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారటీ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీమతి సుంకర వెంకట రమణ చేతులమీదుగా షీల్డ్, మెమెంటోలు అందజేయబడుతాయన చెప్పారు. క్రీడోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక బ్యానర్‌ను శనివారం ఉదయం అడ్డాల సత్యన్నారాయణ, డా. రఘురామ్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డా. వి.ఎన్.వి. సతీష్, డా. రవిచంద్, డా. సుజయ్, డా. వి.వి. రావు, డా. పి. శిరీషలు పాల్గొన్నారు.

## 19వ వార్డులో దళిత తేజం

విజయనగరం : స్థానిక 19వ వార్డు స్టేడియంపేటలో దళిత తేజం కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా దళితులకు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించే అభివృద్ధి సంక్షేమ పథకాలు, రాయితీలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఐవిపి రాజు, 19వ వార్డు కౌన్సిలర్ డా.వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా పై రామ్‌విలాస్ పాశ్వాన్‌ను కోరుతాం

నాతవరం ఫ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా పై కేంద్ర మంత్రి రామ్‌విలాస్ పాశ్వాన్ పార్లమెంట్‌లో ప్రస్తావించాలని కోరుతున్నట్లు లోక్‌జనశక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు.

రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రత్యేక హోదా లేకపోవడంతో ఏపి పడుతున్న ఇబ్బందులను పాశ్వాన్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు సమస్యలన్నీ క్షుణ్ణంగా ఆయనకు వివరిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎం.రమణ, లోవరాజు ఉన్నారు.

## 26న సామాజిక తనిఖీ ప్రజావేదిక

కొయ్యూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఈ నెల 26న ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించనున్నట్లు ఏపిఒ కొండబాబు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి పంచాయతీల్లో ఆడిట్ చేసి, నివేదికను సిద్ధం చేస్తున్నామన్నారు. సామాజిక తనిఖీ ప్రజావేదికకు ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

## నేనూ రాయలసీమ బిడ్డనే: చంద్రబాబు

అమరావతి : తానూ రాయలసీమ బిడ్డనే అనే విషయాన్ని విమర్శలు చేసేవారు గుర్తుపెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. పార్టీ ముఖ్య నేతలతో ఆయన శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందంటూ భాజపా నిన్న ప్రవేశపెట్టిన కర్నూలు డిక్లరేషన్ అంశాన్ని పార్టీ నేతలు ఈ సందర్భంగా ప్రస్తావించారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి రాయలసీమకు చేశామనే విషయం ప్రజలకు తెలుసని సీఎం అన్నారు. ఎన్నడూ కవివినీ ఎరుగని రీతిలో రాయలసీమకు నీళ్లందించామన్నారు. అనంతలో కియా, చిత్తూరులో ఫాక్స్ కాన్ కంపెనీలను ఏర్పాటు చేస్తోంది తెదేపా ప్రభుత్వమేనని ప్రజలు గుర్తించారని చంద్రబాబు నేతలతో అన్నారు. విభజన హామీల అమలు విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచుతామన్నారు. అలాగే, నేతలు అనురించాల్సిన వైఖరిపై సీఎం దిశా నిర్దేశం చేశారు.

# మైక్యూర్ ఆసుపత్రిలో గర్భిణీలకు అవగాహన వారోత్సవాలు




విశాఖపట్నం: ప్రముఖ తల్లి పిల్లల ఆసుపత్రి అయిన మైక్యూర్ ఆసుపత్రి విశాఖపట్నం నందు గర్భిణీల అవగాహనా వారోత్స వాలలో భాగంగా ప్రప్రథమంగా పెద్ద ఎత్తున గర్భిణీలకు అవ గాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. విశాఖపట్నం నలుమూలల నుంచి గర్భిణీలు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. గర్భిణీలు ఎటువంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలి , ఫోలిక్ ఆసిడ్ , కాల్షియమ్ , ఐరన్ , మాంస కృత్తులు , ప్రోటీన్ సప్లిమెంట్స్ యొక్క ఉపయోగాలు, గర్భిణీకి అవసరమైన స్కానింగులతో పాటు మానసిక ఉల్లాసం కొరకు వ్యాయామం మరియు వినోదం మొదలగు పలు ఉపయోగకరమైన విషయా లను ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణుల బృందం డాక్టర్ విద్యారమ , డాక్టర్ రాధికా , డాక్టర్ సౌదామిని మరియు ఫిటల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ మాధురి సభకు విచ్చేసిన వారందరికి తెలియచేశారు. వీటితోపాటు గర్భిణీలు చేసే ఉపవాసాలు లేక మద్యం , పొగాకు మొదలగు మాదకద్రవ్యాల వల్ల పుట్టబోయే బిడ్డపై ఎటువంటి ప్రభావం ఏర్పడవచ్చు అన్న వాటిపై ఇంక ఎన్నో సహజ అపోహలను చక్కగా నివృత్తిచేశారు.

నిర్దిష్ట సమయంలో బి.పి మరియు మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి అని సూచించారు. ఎటువంటి హై రిస్క్ డెలివరీలు అయినా తీసుకోవటానికి మైక్యూర్ ఆసుపత్రి వైద్య బృందం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని అందుకు అత్యాధు నిక వైద్య పరికరాలు , గైనిక్ ఐ.సి.యూ.లు తమ ఆసుపత్రియందు కలవని తెలియజేశారు.

విశాఖపట్నం పరిసర స్త్రీలకు ప్రతి శనివారం సాయంత్రం ఉచితంగా గర్భధారణ మరియు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంకా పలు విషయాలపై పూర్తి స్థాయిలో అవగాహనను కల్పించేందుకు ఆసుపత్రి యాజమాన్యం ఉచిత ప్రెగ్నన్సీ అవేర్నెస్ క్లినిక్ పేరిట తమ ఆసుపత్రిలో నిర్వహిస్తారని చెప్పేందుకు ఎంతో ఆనందంగా ఉందని మైక్యూర్ ఆసుపత్రి అధ్యక్షులు పద్మజ, మహేష్ లు తెలియజేశారు.

## అసాంఘిక కార్యకలాపాలకు

# అడ్డాగా అచ్యుతాపురం

- విచ్చలవిడిగా కోడి పందాలు, గుండాట బల్లలు
- చేతులు మారుతున్న లక్షల రూపాయలు
- కన్నెత్తి చూడని పోలీసులు

అచ్యుతాపురం : మండలంలో గల గ్రామాల్లో ఏ చిన్న పండగ, తీర్థాలు జరిగినా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అచ్యుతాపురం మారింది. మండలంలోని పలు గ్రామాలలో గ్రామ దేవత, తీర్థాల సందర్భంగా కోడి పందాలు, గుండాట బల్లలు, అశ్లీల నృత్యాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో, ప్రదాన రహదారి ప్రక్కనే జోరుగా కోడి పందాలు, గుండాట బల్లలు ఆడుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటంలేదని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రమైన అచ్యుతాపురం పోలీసు స్టేషన్‌కి కూతవేటు దూరంలో ఉన్న ఎదురువాడ పంచాయితీ శివారు గొర్లెధర్మవరం గ్రామంలో గురువారం నల్లమారమ్మ పండగ సందర్భంగా బారీ స్థాయిలో కోడి పందాలు, గుండాట బల్లలు జోరుగా సాగాయి. అయినా పోలీసులు పట్టించు కోకపోవడం విశేషం. కోడి పందాలు, గుండాట బల్లల్లో లక్షల రూపాయలు చేతులు మారుతున్నా అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలిసు స్టేషన్‌కు సమీపంలో పట్టపగలు బహిరంగంగానే కోడి పందాలు, జూదాలు జోరుగా సాగినా ఎవరూ పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోడి పందాలు, గుండాట బల్లల వలన అనేక పేద కుటుంబాలు నలిగి పోతున్నాయి. అయితే నిర్వాహకులు మాత్రం పెద్దమొత్తంలో జేబులు నింపుకుంటు న్నట్లు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కోడి పందాలకు, జూదాలకు బలి చేస్తూ చేతులో చిల్లి గవ్వలేకుండా పోతుందని కొంత మంది బాదిత కుటుంబాల మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోడి పందాలు, గుండాట బల్లలు జరగకుండా చూడాలని పలువురు బాదిత మహిళలు కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లు పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస చిట్టివలస జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల,సంతపేట అంబేద్కర్ జివిఎంసి ఉన్నత పాఠశా లలో పదవతరగతి చదువు తున్న 150మంది విద్యార్థులకు పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పలరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవ్వ.వెంకటరావు కిట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొప్పల రమేష్ మాట్లాడుతూ మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పరీక్షలు జరగబోయే నేపద్యంలో వారు ఇబ్బంది లేకుండా అట్టలు, పరీక్ష సామాగ్రి ఇస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలోతె దేపా నాయకులు కొప్పలకృష్ణ, టొంపల సూరిబాబు, చేట్ల త్రినాథ్ రెడ్డి, తమ్మిన. సూర్యప్రకాష్,వాడ్ర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ కేంద్రంలో విద్యార్థులకు శిక్షణ

### రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వర రావు




ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న ఇన్నోవేషన్ కేంద్రంలో రానున్న విద్యా సంవత్సరం నుంచి నైపుణ్యాల శిక్షణ అందించడం జరుగుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఇనుస్ట్రుమెంటేషన్ విభాగంలో నిర్వహిస్తున్న స్పైక్స్ 2018 సదస్సు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ నేడు ఉపాధికి కొరత లేదని, దీనికి అవసరమైన నైపుణ్యాలను అందిపుచ్చుకోవడం ఎంతో అవసరమన్నారు. హెచ్‌పిసిఎల్ డిజిఎం ఎస్.మురళీ మోహన్ మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా పనిచేస్తే విజయం సాధ్యపడుతుందన్నారు. ఎలైట్ ఇండస్ట్రీస్ ఎండి పి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సానుకూల దృక్పథం ఎంతో అవసరమన్నారు. ఆకళింపు చేసుకోవడం, అవగాహన ఎంతో కీలకమన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య డి.వి రామకోటిరెడ్డి, సదస్సు కన్వీనర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, విద్యార్థి కన్వీనర్ పి.ఎన్.జి.ఎస్ బసవ రాజు తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను రిజిస్ట్రార్ ప్రధానం చేశారు.

## విద్యుత్ కార్మికుల న్యాయమైన పోరాటానికి సిపియం సంపూర్ణ మద్దతు

### సిపియం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నం: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపియం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తోంది. ఏళ్ళతరబడి విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని లోకనాథం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానాన్ని రద్దుచేయాలని, థర్డ్‌పార్టీ విధానాన్ని రుద్దచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిత్యం కార్మికుల పక్షానే పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకొనే పచ్చ 'బాబు'కు విద్యుత్ కార్మికులు సమస్యలు ఎందుకు పట్టడంలేదని ప్రశ్నిస్తున్నారు.

# సైబర్ సెక్యూరిటీలో నిపుణత సాధించాలి

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




విశాఖపట్నం: సైబర్ సెక్యూరిటీ, డేటా అనలటిక్స్‌లో నిపుణత సాధించాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు.

శనివారం సాయంత్రం ఏయూ సెంటర్ ఫర్ డాటాఅనలటిక్స్, సైబర్ సెక్యూరిటీలో నిర్వహిస్తున్న వర్క్‌షాప్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాచార నిర్వహణ ఎంతో కీలకమన్నారు. ఈ రంగాలలో నిపుణుల అవసరం పెరుగుతోందన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య జి.శశిభూషణ రావు మాట్లాడుతూ 2020 నాటికి వెయ్యిరెట్టు అధికంగా సమాచార సరఫరా చేసే సామర్థ్యంతో ఉపకరణాలు అవసరమన్నారు. నేడు గ్రీ న్ కమ్యూనికేషన్ అత్యవశ్యక అంశంగా మారుతోందన్నారు. కార్యక్రమంలో కేంద్రం సంచాలకులు ఆచార్య ఎం.శశి, ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం శిక్షణ పూర్తిచేసిన వారికి సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.

## గంటా నారాయణమ్మ ట్రస్ట్ ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయం లో ట్రస్ట్ ప్రతినిధి గంటా రవితేజ ,భీమిలి ఇన్చార్జి చిక్కాల విజయబాబు ఆద్వర్యంలో జి.ఎన్.ఎం.ట్రస్ట్ చేపెట్టవలిసిన కార్యక్రమాలకోసం నియోజకవర్గం ముఖ్య సభ్యులతో సమావేశం జరిగింది. అరుహులై ఉండి వికలాంగుల ధ్రువ పత్రం పొందలేని లబ్ది దారులకు సదరం క్యాంపు నిర్వహించి అరుహులకు సదరు దృవీకరణ పత్రములు మంజూరు చేసి తద్వారా ఫించన్లు మరియు ప్రభుత్వము ద్వారా ఇతర పథకాలు మంజూరు కోసం,రాబోయే వేసవికాలం లో నీటి ఎద్దడిని దృష్టిలో వుంచుకొని ప్రతీ మండలం లోను వార్డుల్లో మంచినీటి ట్యాంక్ ద్వారా మంచినీటి సరఫరా చేయటకు ,అలాగే రూరల్ మండలాలో స్పోర్ట్స మీట్ ను నిర్వహించి మెరిట్ సర్టిఫికెట్స్ ప్రోత్సాహకములు ప్రధానం చేసి విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించడం. సంచార వైద్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు ,ఆటో మరియు లారీ డైవర్లకు యూనీఫారాలు సరఫరా చేయుట,వైద్య కేంద్రలు నిర్వహించి రోగులకు హెల్త్ కిట్స్ పంపిణి, నిరుద్యోగ యువతకు ట్రస్ట్ ద్వారా జాబ్ మేళాలు నిర్వహించి ఉద్యోగ కల్పన వంటి ఇతర మొత్తం 35 విధముల సేవలను చేయుటకు రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమం లో భీమిలి మార్కెట్ కమీటి చైర్మన్ కోరాడ.నాగభూషణరావు,ఎం.పి.పి యరబాల.క్రిష్ణవేణి, అనిల్ ప్రసాద్,భీమిలి మండల టి.డి.పి.అద్యక్షులు డి.ఎ.ఎన్.రాజు,తదితరులు పాలుగున్నారు

## మర్రిపాలెం ఉడా లే అవుట్ వద్ద గంధం చెట్టును నరికి న గుర్తు తెలియని వ్యక్తులు ...



కంచరపాలెం : జివిఎంసి పరిది స్థానిక మర్రిపాలెం ఉడా లే అవుట్ వద్ద పి.ఎఫ్ కార్యలయం సమీపంలో ఉన్న గంధం చెట్టును శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నరికి తీసుకొని వెళ్లిపోయారు. దింతో స్థానికులు కంచరపాలెం క్రైం పోలీసు లకు సమాచారం అందించారు. గంథం చెట్టు ఖరీదు సుమారు 8 లక్షలవరకు ఉంటుందని స్థానికులంటున్నారు. ఎలక్ట్రికల్ కట్టర్ తో చెట్టు ను నరికి నట్లు తెలుస్తుంది . కాగ కంచరపాలెం క్రైం సి.ఐ ఎన్ .సాయి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

# పెట్టుబడుల సదస్సుల వల్ల ఫలితం శూన్యం

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.నరసింగరావు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుంచి పెట్టుబడుల సదస్సుల పేరుతో ప్రజాధనాన్ని వృద్ధా చేస్తున్నదని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.నరసింగరావు విమర్శించారు. గత రెండేళ్ళలో భాగస్వాముల సదస్సులో 876 ఎంఓయులలో రూ.11లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ ప్రజలను వంచిస్తోందని అన్నారు. శనివారం నగర పార్టీ కార్యాలయంలో ఇటువంటి వట్టిమాటలు చెప్పి ప్రజలను మోసగించవద్దని కోరుతున్నామన్నారు. వాస్తవంగా పెట్టుబడులుగాని, ఉపాధి కాని ఉత్తరాంధ్రలో ఈ సదస్సుల వల్ల ఏమాత్రం రాలేదు. సదస్సుల పేరిట ప్రజల డబ్బును వృద్దగా ఖర్చు పెట్టడం ఆపాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తే పన్ను రాయితీలు వస్తాయి. పన్ను రాయితీలొస్తేనే పరిశ్రమలు వస్తాయనేది వాస్తవం. ప్రభుత్వరంగ పరిశ్రమలైనా హిందూస్తాన్ పెట్రోలియం, విశాఖ స్టీల్ లాంటి పరిశ్రమల్లోనే వేలాది కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని తెలియజేశారు. ఉత్తరాంధ్రలో ప్రధానమైన ప్రభుత్వరంగ పరిశ్రమలు విశాఖలో కేంద్రీకరించబడ్డాయి. ఈ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేసి నాశనం చేసే ప్రయత్నం చేయొద్దని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. ప్రభుత్వరంగాన్ని ప్రోత్సహించకుండా ప్రైవేట్‌ను ప్రోత్సహించాలనే తెలుగుదేశం పారిశ్రామిక విధానం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధ్వన్న పరిస్థితిల్లోకి నెడుతున్నది. ఇలానే కొనసాగితే రాబోయేకాలంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం వామపక్షాలు పోరాడుతాయని సిపిఎం తరుపున తెలియజేస్తున్నాం.

## పూడిమడకలో దివ్యాంగులను గుర్తించేందుకు సర్వే



అచ్యుతాపురం: 18 సంవత్సరాలలోపు ఉన్న దివ్యాంగులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు సిఆర్‌పి ఎమ్.రాజారావు అన్నారు. శనివారం మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడకలో దివ్యాంగులను గుర్తించేందుకు ఆయన ఐఇఆర్‌టి చంధ్రశేఖర్‌తో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌పి రాజారావు మాట్లాడుతూ సర్వశిక్ష అభియాన్ వారు సహిత టెక్నాలజీ ద్వారా రూపొందించిన యాప్‌లో 19 అంశాలకు సంబంధించి దివ్యాంగ విద్యార్థుల వివరాలను పూడిమడక ఉన్నత పాఠశాలలో 25 మందిని, కడపాలెం, కొండపాలెం, జాలారిపాలెం, పూడిమడక గ్రామాలలో 30 మంది దివ్యాంగుల విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పినట్లు ఆయన తెలిపారు.

# 26 నుంచి పెద్దింటమ్మ ఉత్సవాలు

రోలుగుంట : కుసర్లపూడి గ్రామంలో ఈ నెల 26న శుద్ధ ఏకాదశి నుంచి వచ్చే నెల 2వ తేదీ పౌర్ణమి వరకూ శ్రీదేవి పెద్దింటమ్మ ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగ నున్నాయి. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండి సింహాద్రి గ్రామ వీధుల్లో విద్యుత్ అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహణ, కార్యక్రమాల ఏర్పాట్లపై వివరించారు. ఈ ఉత్సవాలు 26న విజయ ప్రతీక జెండా వెదురు ప్రతిష్ఠతో ప్రారంభమవుతాయన్నారు. అదే రోజు రాత్రి ఓ తండ్రి నీకో నమస్కారం, 27న రాత్రి కాకినాడ మాఘపట్నం శక్తిపీఠం స్వామి ప్రవచనాలు, 28న సత్యహరిశ్చంధ్ర, వచ్చే నెల 1న స్త్రీలే పాత్రదారు లుగా పల్లె పడుచు నాటకాలు ప్రదర్శిస్తారన్నారు. ముగింపు రోజు 2న గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ఉంటాయన్నారు. ప్రతీ రోజూ అన్నసమారాధాన నిర్వహిస్తామన్నారు.

## గీతం'నిర్వాణ'2018

# సాంకేతిక ఉత్సవం ముగింపు




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐఇఇఇ) విద్యార్థి విభాగం శనివారం గీతం 'నిర్మాణ-2018' జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ముగిసింది.ఈ సాంకేతిక ఉత్సవంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు నుంచి 1000 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, సాంకేతిక యవజనోత్సవంలో భాగంగా మొబైల్ హ్యాకింగ్ పై వర్కుషాప్‌తో పాటు సాంకేతిక నమూనాల ప్రదర్శన, నూతన ఆలోచనలపై ప్రసంగాలు ఏర్పాటు చేశామ న్నారు. విద్యార్థులు ఈ ఫెస్ట్ ప్రయోగాత్మకమైన మొబైల్ హ్యాకింగ్ గురించి,సైబర్ సెక్యూరిటీ గురించి,ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ, టెక్నికల్ ఎక్స్‌పో, ఆర్ట్ ఎక్స్‌పోలు విద్యార్థులును ఆకట్టుకున్నాయి.

కార్యక్రమంలో ఇఇఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ జి.వికె.ఆర్. శాస్త్రి, ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై.జయశ్రీ, సిఎస్ఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.తమ్మిరెడ్డి ,ఐఇఇఇ ఫ్యాకల్టీ విభాగం కోఆర్డినేటర్ కె.ఎమ్.చిష్టి, విద్యార్థుల విభాగం కో-ఆర్డ్‌నేటర్లు సి.హెచ్. హర్షవర్దన్, డి.రవికిరణ్, సిహెచ్.ప్రవలిక,టి.వర్మ . తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## సానుభూతి పర్యటన

ప్రపంచ దేశాల ముందు మన దేశంలో అన్నివర్గాల పట్ల సమభావం ఉందని సమర్థించుకోవడం కష్టం. భారత్ ఉదారవాద, బహుళ సమాజమనీ, ప్రజాస్వామ్య వ్యవస్థ అనీ పాశ్చాత్య సమాజాన్ని మెప్పించగలగాలె. ఇదే విధంగా సిక్కులు ఖలిస్థాన్ భావజాలం వైపు మొగ్గకుండా, మన రాజకీయ విలువలను బోధించాలె. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశం ఆచరిస్తున్న రాజకీయ విలువలే బలమైన ప్రచారాంశాలు. కెనడా ప్రధాని ట్రూడో మన దేశంలో వారం రోజుల పాటు పర్యటించినా ప్రభుత్వం కానీ, మీడియా కానీ పెద్దగా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఒకప్పుడు జి7 కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన కెనడా పెద్ద దేశాలలో ఒకటి. రాజకీయాలలో చిన్న వయస్కుడు, ఉదారవాద నాయకుడు అయిన ట్రూడోకు ఇతర దేశాలలో రాక్‌స్టార్‌కు ఉన్నంత క్రేజీ ఉన్నది. కానీ ఆయన పట్ల మన ప్రభుత్వం, మీడియా పట్టనట్టు ఉండటానికి కారణం- ఆయన కెనడాలోని ఖలిస్థాన్‌వాదులతో చెట్టాపట్టాలేసుకు తిరగడం. ఇతర పెద్ద దేశాల నాయకులు వచ్చినప్పటి మాదిరిగా, ట్రూడోను ప్రధాని మోదీ విమనాశ్రయానికి వెళ్ళి ఆహ్వానించలేదు. తన సహజశైలిలో ఆహ్వానం పలుకుతూ ట్వీట్ కూడా చేయలేదు. ట్రూడో తాజమహల్ సందర్శిస్తే జిల్లా అధికారులు తప్ప ఇతర పెద్దలు లేరు. గుజరాత్ సందర్శించినప్పుడు మోదీ వెంటలేరు. ట్రూడో పర్యటన ముగింపు దశలో మాత్రం ప్రధాని మోదీ ఢిల్లీలో స్వాగతం పలికారు. కొన్నిరంగాల్లో ఒప్పందాలు కూడా కుదిరాయి. అటు స్వదేశంలోని సిక్కులను ఆకట్టుకోవాలె, ఇటు భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకొని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలనేది ట్రూడో ఆశ. కానీ ఈలోగా ఖలిస్థాన్ సానుభూతి పరుడు జస్పాల్ అత్వాల్ వివాదం తలెత్తడం తో పరిస్థితి మొదటికి వచ్చింది. ట్రూడో పర్యటన ఉదంతం ద్వారా అవసరమైతే భారత్ ఎంత కరుకుగా వ్యవహరిస్తుందో ఇతర దేశాలకు చాటినట్టయింది. భారత్ ఇంత కరుకుగా వ్యవహరించడానికి కెనడాలో, పాశ్చాత్య దేశాలలో సాగుతున్న ఖలిస్థాన్ కార్యకలాపాలు కారణం. పంజాబ్‌లో ఉగ్రవాదం మటుమాయమైనప్పటికీ, కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాద భావజాలం ఇంకా బలంగా ఉన్నది. ఒక్క కెనడాలోనే కాదు, పాశ్చాత్య ప్రపంచమంతా కొత్త రూపం లో ఇంకా బలమైన పునాదితో ఖలిస్థాన్ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఖలిస్థాన్ భావజాలం ఉగ్రవాద రూపంలో సఫలం కాదని భావించిన వారు ఇప్పుడు భిన్న పంథా చేపట్టారు. రెఫరెండం 2020 పేర రెండేండ్ల తరువాత ఖలిస్థాన్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ప్రచారోద్యమం సాగుతున్నది. కొద్ది కాలం కిందట కెనడా గురుద్వారాలలోకి భారతీయ రాయబారులు రావడాన్ని నిషేధించారు. ఇప్పుడు ఈ నిషేధం అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పాకింది. ఇటీవల పంజాబ్‌లో స్కాట్లాండ్‌కు చెందిన జగ్తార్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై హిందువాద సంస్థలకు చెందిన వారి హత్యకు బాధ్యుడనే అభియోగం ఉన్నది. దీంతో ఆయనను విడుదల చేయాలనే ప్రచారం విదేశాలలో సాగుతున్నది. కెనడా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్న వారు భారత వ్యతిరేక ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తుండటం గమనార్హం. ఖలిస్థాన్ ఉద్యమాన్ని తిరగదోడే పరిణామాలు భారత-కెనడా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. 1980 దశకంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పంజాబ్‌లో చెలరేగిపోతున్నప్పుడు, కెనడాలోని సిక్కుల నుంచి భారీగా మద్దతు లభించింది. కెనడా కూడా క్యుబెక్ రాష్ట్రంలో వేర్పాటువాదాన్ని ఎదుర్కొంటున్నది. ఫ్రెంచి మాట్లాడేవారు అధికంగా ఉన్న ఈ రాష్ట్రం కెనడా నుంచి వేరుపడాలనే వాదన ఉన్నది. వేర్పాటువాదం పాశ్చాత్య దేశాలలోనూ ఉన్నది. అమెరికా కూడా ఒకప్పుడు అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాలు విడిపోవాలని యత్నించినప్పుడు. అత్యంత క్రూరంగా అణచివేసింది. అణచివేత విధానాలు సమర్థనీయం కాదు కానీ, పాశ్చాత్య దేశాలు తమకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నట్టు గా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. కెనడాలోని దాదాపు మూడున్నర కోట్ల మొత్తం జనాభాలో సిక్కులు నాలుగైదు లక్షల మంది ఉంటారు. కానీ వీరంతా కొన్ని ప్రదేశాలలో కేంద్రీకృతమై ఉండటం వల్ల వీరి ఓట్లు కీలకమైనవిగా మారాయి. ఉదారవాద భావజాలం గల జస్టిన్ ట్రూడో సిక్కుల పట్ల సానుభూతితో ఉంటున్నారు. మోదీ క్యాబినెట్‌లో కన్నా తమ మంత్రివర్గంలో ఎక్కువమంది సిక్కులు ఉన్నారని ట్రూడో వ్యాఖ్యానించారు. ఖలిస్థాన్ అనుకూల ఖాల్సా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ట్రూడో పర్యటన పట్ల అంతా పార్టీ విభేదాలకు అతీతంగా ఏకాభిప్రాయంతో వ్యవహరించినట్టు కనిపిస్తున్నది.

## జిమ్నాస్టిక్స్‌లో తెలుగమ్మాయి అరుణ ప్రతిభ



మెల్‌బోర్న్: జిమ్నాస్టిక్స్.. రెండేళ్ల క్రితం వరకు ఈ పేరు పెద్దగా పరిచయంలేనిద ఆట. 2016లో జరిగిన రియో ఒలింపిక్స్‌లో భారతదేశం తరపున ఈ పోటీల్లో పాల్గొంది దీపా కర్మాకర్. ఫైనల్లో తృటిలో పతకాన్ని కోల్పోయిన దీప దేశానికే ఈ క్రీడను మరోసారి పరిచయం చేసింది. సుమారు 52 ఏళ్ల తర్వాత జిమ్నాస్టిక్స్ విభాగంలో దేశం తరఫున ప్రాతినిధ్యం వహించిన మహిళగా రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఇదంతా ఎందుకు అని అనుకుంటున్నారా!.తాజాగా ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భారత్‌కు చెందిన అరుణ బి.రెడ్డి కాంస్య పతకం గెలిచింది. మహిళల వాల్ట్ విభాగంలో నిర్వహించిన పోటీలో అరుణ రెండుసార్లు పోటీపడి 13.649 సగటుతో మూడో స్థానంలో నిలిచింది. స్లొటశీనియాకు చెందిన జస కిస్లెఫ్(13.800) స్వర్ణం గెలుచుకోగా, ఆస్ట్రేలియాకు చెందిన ఎమిలి వైట్‌హెడ్(13.699) రజతం దక్కించుకుంది. ఇదే ఈవెంట్లో మరో భారత అమ్మాయి ప్రణతి నాయక్(13.416) ఆరో స్థానంలో నిలిచారు. జిమ్నాస్టిక్స్ ప్రపంచకప్‌లో భారత్ తరపున పతకం గెలిచిన తొలి మహిళగా 22 ఏళ్ల అరుణ చరిత్ర సృష్టించింది. అరుణ హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి. కరాటేలో అరుణ బ్లాక్ మెడల్ సాధించారు. అంతేకాదు గతంలో ఆమె కరాటే శిక్షకురాలిగా కూడా పనిచేశారు. 2014 కామన్వెల్త్ గేమ్స్‌లో అరుణ అర్హత పోటీల్లో 14వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఆసియా గేమ్స్‌లో తొమ్మిదో స్థానంలో నిలిచిన మన తెలుగమ్మాయి.. 2017 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది.

## టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ



భీమునిపట్నం : సంగివలస, ఇడబ్ల్యూజీ కాలనీలో టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు ఎం.ఇ. స్కూల్ విద్యార్థులకు టైలు, బెల్టులు చేతిరాతకు ఉపయోగ పడే కాపీ రైటింగ్ పుస్తకాలు ఎస్.ఎం.సి చైర్మన్ పద్మ, సత్య బాపిరాజు సింహాచలం, ముత్యాలరావులు అంద జేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. కె.సన్యాసమ్మ మాట్లాడుతూ ఈ సేవా కార్య క్రమం ద్వారా చేయూత తో పాటు నైతిక విలువలను సేవద్రుక్పదాన్ని పిల్లలలో నిపడం లో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సింహాచలం విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీమన్నార్ రాజగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



విజయనగరం : పట్టణంలోని కొత్తపేట అనాసపురపు వీధిలో వేంచేసి యున్న శ్రీమన్నార్ రాజగోపాల స్వామి వారి ఆలయంలో 25న ఆదివారం పాల్గుణ శుద్ధ దశమి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని శ్రీరాజగోపాలస్వామి సేవా సమితి ప్రతినిది అవనాపు శివప్రసాద్ వెల్లడించారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 25న ఉదయం గణపతి పూజ, రక్షాబంధన, మంగళాశాసనంతో బ్రహ్మో త్సవాలు ప్రారం భమవుతాయన్నారు. ప్రముఖ పండితులు, సింహాచలంకు చెందిన మోర్త సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఋత్వికులు స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను వేద పండితులు నిర్వహిస్తున్నారన్నారు. 26న శనివారం ఉదయం సుప్రభాత సేవ, ప్రధానమైన శ్రీరుక్మిణి, సత్యభామ సమేత మన్నార్ రాజగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగ తుంద న్నారు. 27న ఉత్సవాల్లో అత్యంత ప్రధానమైన సుదర్శనయాగం జరుగుతుందన్నారు. 28న నిత్య హెూమాలు, పండిత సత్కారం జరుగుతుందన్నారు. 1న శ్రీవిష్ణు సహస్ర నామ హవనము, ప్రసాద వితరణ కార్యక్రమాలు, 2న ఉత్సవాల చివరి రోజున స్వామివారికి చూర్ణోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, ధ్వజారోహణ, సాంస్కృత కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సేవా సమితి ప్రతినిధులు ముచ్చు రామలింగస్వామి, కంది మురళీ నాయుడు, పురోహితుడు ఫణిహారం మణిబాబు, శ్రీధర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి రమణ తదితరులు పాల్గొన్నారు.

## 26న డిఇసి మాత్రలు పంపిణీ

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వి.వెంకటరావు



విజయనగరం : జిల్లాలో ఈనెల 26న జాతీయ ఫైలేరియా దినోత్సవం సందర్భంగా డిఇసి, ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వి.వెంకటరావు స్పష్టం చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 23,08,697 మందికి మాత్రలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ప్రతి గ్రామంలో 600 జనాభాకు ఇద్దరు వాలంటీర్లను నియమించామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 57,71,742 డిఇసి మాత్రలు, 23,08, 697 ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఒక డిఇసి మాత్ర, ఒక ఆల్బెండజోల్ మాత్ర మింగించాలని చెప్పారు. ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలకు రెండు డిఇసి మాత్రలు, ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలన్నారు. 15 సంవత్సరాల వయస్సు పైబడినవారు మూడు డిఇసి మాత్రలు, ఒక ఆల్బెండజోల్ మాత్ర వేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు మాత్రలు వేసుకోకూడదని సూచించారు. కీటక జనిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్యూలెక్స్ దోమ కాటువలన ఫైలేరియా వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఫైలేరియా వ్యాది గ్రస్తున్ని కుట్టిన ఆడ క్యూలెక్స్ దోమ ఆరోగ్యవంతుల్ని కుట్టడం వలన వ్యాధి సంక్రమిస్తుం దన్నారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్యాధికారి డా.సి.పద్మజ, జిల్లా మలేరియా అధికారి డా.రవి కుమార్‌రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి కె.లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### “అభినవ గీతాంజలి”

'శ్రమ'కు తగిన మూల్యం లభించే రోజు
శ్రామిక జీవితాల్లో సిరికాంతులు మెరిసే రోజు
పల్లె గుండెల్లో మల్లెలు విరిసే రోజు
సంపూర్ణ గ్రామీణ వికాసం సాధించిన రోజు
నేలను నమ్మిన రైతన్నల బతుకుల్లో
ఆశల హరివిల్లులు చిగురించే రోజు
పారంపర్య వృత్తుల ప్రాభవం పెరిగే రోజు
కళలకు ఆదరణ పెరిగే రోజు
కులమత వర్గ విభేదాల్లేని సామరస్యపురోజు
సంకుచిత భావాలు పొడసూపని రోజు
ధరల దాడి లేని రోజు
అలజడులు... ఆపదలు దరి చేరని రోజు
అంటరాని కంటపడని వ్యాధులు సోకని రోజు
అందరికీ ఆరోగ్యం అందే రోజు
ప్రశాంత చిత్తంతో మనగలిగే రోజు
ఓ పరమాత్మా! మానవాళికి అనుగ్రహించు!

...కె.వి.ఎస్. నరసింహం

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: దశమి సా.5.35; మృగశిర ఉ.7.37; ఆరుద్ర తె.5.58; మ.వ.3.26ల 4.55.

ఆదివారం 25-02-2018

a **మేషం** : నూతన టెండర్ల విషయమై ప్రముఖులతో సంప్ర దింపులు జరుపుతారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత అవసరం. ఉద్యోగ భద్రత వల్ల భవిష్యత్ పట్ల భరోసా వస్తుంది.తరచూ దైవ కార్యాల్లో పాల్గొంటారు. ఆత్మ విశ్వాసంతో సవాళ్ళను ఎదుర్కొంటారు. రాబోయే ఆదాయానికి తగినట్టుగా ప్రణా ళికలు రూపొం దించుకుంటారు. పెద్దలను అనా రోగ్య సమస్యలు బాధిస్తాయి. వృత్తి వ్యాపారాల కోసం ధనం అధికంగా వెచ్చిస్తారు. b **వృషభం** :బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తుల పట్ల అవసరం. బంధువుల విషయంలో తలదూర్చడం కంటే మీ పనులు మీరు చేసుకోవడం మంచిది. మీ సంతానం మీ మాటను గౌరవిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతారు. స్త్రీలకు ప్రకటనలు, స్కీముల పట్ల అవగాహన అవసరం. **మిథునం** : పాత మిత్రుల కలయికతో గత అనుభవాలు జ్ఞప్తికి వస్తాయి. దీర్ఘకాలంగా కోర్టులో ఉన్న కేసు ఒకటి మీకు ఊరటనిస్తుంది. స్త్రీలు గృహోపకరణాలు కొనుట పట్ల ఆసక్తి చూపుతారు. రాబడికి తగినట్లుగా ఖర్చులు ఉంటాయి. దైవ కార్యాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. d **కర్కాటకం** : వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. సాహస ప్రయత్నాలు విరమించండి. పలుకు బడి ఉన్న వ్యక్తులతో పరిచయా లేర్పడతాయి. కుటుంబీకుల కోసం ధన బాగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఒక కార్యం నిమిత్తం ఆకస్మికంగా ప్రయాణం చేస్తారు. e **సింహం** : పత్రిక, ప్రింటింగ్ రంగాల వారికి ఓర్పు, అంకితభావంతో శ్రమించాల్సి ఉంటుంది. స్త్రీలకు పనివారతో ఇబ్బందులు తలెత్తుతాయి. మీరు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మిత్రులను కలుసుకుంటారు. చేతివృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. విద్యార్థుల ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచింది. f **కన్య** : ఇంటా బయట అధిక కృషి అనంతరం మంచి ఫలితాలను పొందుతారు. కొబ్బరి, పండ్ల, పూల, చిరు వ్యాపారులకు కలిసిరాగలదు. హామీలు, మధ్య వర్తిత్వా లకు దూరంగా ఉండటం మంచిది. స్త్రీలకు ఆర్జనపట్ల ఆసక్తి, అందుకు అనువైన పరి స్థితులు నెలకొంటాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాలను చేజార్చు కుంటారు. g **తుల** : స్త్రీలకు ఆరోగ్య కరమైన సంప్రదింపులు జరుపుతారు. సభలు, సమావేశాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. అనుకోని ఖర్చులు, ఇతరాత్రా సమస్యల వల్ల మానసిక ప్రశాంతత లోపిస్తుంది. h**వృశ్చికం** : బంధువుల రాకపోకలు అధికమవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాల విషయంలో పునరాలోచన అవసరం. రుణాలు తీరుస్తారు. మీ సంతానం వివాహం, విద్య విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనుపరుస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. పోస్టల్, ఎల్.ఐ.సి ఏజెంట్లకు ఆర్థికంగా బాగుంటుంది. i**ధనుస్సు** : ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. ఉద్యోగస్తులకు పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికా కులు అధికంగా ఉంటాయి. దైవ, సేవా కార్యక్రమాలకు సహాయ సహ కారాలు అందిస్తాయి. వస్త్ర, బంగారు, ఫ్యాన్సీ, పచారీ వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. j **మకరం** : గృహ మార్పులు, మరమ్మతులు అనుకూలిస్తాయి. స్త్రీల, ఆలోచ నలు, అభిప్రాయాలకు మంచి స్పందన లభిస్తుంది. హోటల్, తిను బండరాలు, చిరు వ్యాపారులకు అశాజనకం. ప్రింటింగ్ రంగాల వారికి ఒత్తిడి బాగా ఉంటుంది. ప్రతి పనిలోనూ ఎదుటివారి నుంచి విమర్శలు రాకుండా జాగ్రత్త తీసు కోవలసి ఉంటుంది. k **కుంభం** : మీ యత్నాలకు కుటుంబీకుల సహకారం అందు తుంది. ఆస్తి పంపకాలు, భూ వివాదాలు ఒక కొలిక్కి వస్తాయి, వాహనం విలువైన వస్తువులు ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా మెలగండి. విద్యార్థులు క్రీడలు, క్విజ్ పోటీల్లో రాణిస్తారు. గృహ నిర్మాణాలలో స్వల్ప అడ్డంకులు, చికాకులు ఎదుర్కొంటారు. L **మీనం** :సత్కాలం ఆసన్నమైంది, అనుకున్న పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఉద్యోగస్తులు యూనియన్ కార్య కలాపాల్లో తలమునకలై ఉంటారు.


# హనుమాన్ చాలీసా యొక్క ప్రాముఖ్యిత



హనుమాన్ చాలీసా అంటే ఆత్మలకు భయం అని మరియు హనుమంతుడు అంటేనే ర్యానికి మారుపేరు అని తెలియచెప్పిన ఈ చాలీసా అత్యంత ప్రసిద్ధి చెందింది. అత్యంత శక్తివంతమైనది అని పిలువబడుతున్న ఈ హనుమాన్ చాలీసాను శ్రీరామచంద్ర భక్తుడు గొప్ప నైష్ఠిక భక్తుడు, తులసీదాస్ రచించారు. తులసీదాస్, రచించిన రచనలలో అత్యంత ఉత్తమమైనది, ముఖ్యమైనది తులసీ రామా యణము. హనుమాన్ చాలీసా ప్రాముఖ్యత ఏమిటి అనే ప్రశ్నకు వస్తే, చాలీసాలోని శ్లోకాలకు అర్థమేమిటి, దీనియొక్క శక్తివంత మైన మహిమ ఏమిటి అనే విషయాన్ని మనం తెలుసు కుందాము. ఈ వ్యాసం హనుమాన్ చాలీసా యొక్క ప్రాముఖ్యత గురించి తెలియ చెపుతుంది. దాదాపు హనుమాన్ చాలీసాలోని ప్రతి పదం అనేక రకాల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. వివిధ శ్లోకాలను దోహాలుగా కూడా పిలుస్తారు. చాలీసాలోని కొన్ని ముఖ్యమె%న శ్లోకాలను మరియు హనుమాన్ చాలీసా చదవటంవలన కలిగే మొత్తం ప్రయోజనాలను మనం ఇక్కడ పరిశీలిద్దాం.

హనుమాన్ చాలీసాలోని ప్రారంభ దోహా జయ హనుమాన్ జ్ఞాన గుణ సాగర వల్లే వెయటం వలన జీవితంలో స్వాభావిక దివ్య జ్ఞానాన్ని పొందుతారు. ఈ జ్ఞాన సహాయంతో, జీవితంలో ప్రతిష్టంభించిన అనేక సవాళ్లు, దాదాపు అసాధ్యం అనుకున్న వాటిని సాధించగలుగుతారు. మహావీర్ విక్రమార్కుడుతో మొదలయ్యే 'మూడవ దోహా' ప్రజలలో బలాన్ని నింపుతుంది మరియు అవాంఛనీయమైన సహవాస ప్రభావాలనుండి బయట పడడానికి సహాయ పడుతుంది. చాలీసాలోని ఏడవ మరియు ఎనిమిదవ శ్లోకాలు, శ్రీరాముడి ఆత్మతత్వాన్ని అర్థం తెలియచేస్తాయి మరియు దేవుని దివ్యసన్నిధికి చేరువ చేస్తాయి. 14వ మరియు 15వ దోహాలు ఒక వ్యక్తి కీర్తిప్రతిష్టలు పొందటానికి సహాయం చేస్తాయి. మీ పనులు నిర్వహించడానికి కావలసిన సామర్థ్యం మరియు మీ సామ ర్థ్యం పట్ల అందరి ప్రశం సలు అందు కుంటారు. 11వ ఛౌపయి చదవ టం వలన పాములు మరియు విష జంతువుల భయం తొల గించ డానికి సహాయం లభిస్తుంది. 16వ మరియు 17 ఛౌపయిస్ చదటం వలన జీవితంలో కోరుకున్న స్థానానికి ఎదగటానికి సహాయ పడుతుంది. అది ఒక కార్యాలయంలో వద్ద ప్రమోషన్లు కావొచ్చు లేదా ఉద్యోగానికి సంబంధించినది అయి ఉండవొచ్చు. 20వ దోహా చదవటం వలన జీవితంలో అనేక సవాళ్లను అధిగమించవొచ్చు మరియు అనేక అడ్డంకులు తొలగిపోయి లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది. 24వ ఛౌపయి, ముఖ్యమైనది, ఢాకిణి పిశాచాలు, భూతాలు మరియు చేతబడి ప్రభావాలు పడకుండా ఉండటానికి సహాయ పడుతుంది. చాలీసాలోని ప్రతి దోహాతో ముడిపడి జీవులకు అనేక లాభాలు ఉన్నాయి. అందువలన హనుమాన్ చాలీసాకు గొప్ప ప్రాముఖ్యత ఉన్నది.

## సంకీర్తన



# సత్యదేవున్ని దర్శించిన హైకోర్టు జడ్జి ఎన్.బాలయోగి



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని హైకోర్టు జడ్జి ఎన్.బాలయోగి శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద్ర, ఆలయ సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్ ఘన స్వాగతము పలికారు. దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీస్సులు అందించగా ఈవో శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాది రాజాల.చిట్టిబాబు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీనారాయణ, గణపతి, ఆర్పై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రధానితో పుదుచ్చేరి మంత్రివర్గం భేటి

యానాం : అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రం అరోవిల్లి స్వర్ణోత్సవాలల్లో పాల్గొనేందుకు ఆదివారం పుదుచ్చేరి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదితో పుదుచ్చేరి మంత్రి వర్గం లాస్‌పేటలో విమానాశ్రయంలో బేటీ కానున్నట్లు పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి తెలిపారు. 24న చెన్నై వస్తున్న ప్రధాన మోది ఆదివారం ఉదయం 10 గంటలకు హెలీకాప్టర్లో పుదుచ్చేరి చేరుకుంటరు. 10-40కి పుదుచ్చేరి లోని అరబిందో ఆశ్రమాన్ని సందర్శిస్తారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడిన తరువాత అరోవిల్లి స్వర్ణోత్సవాలకు బయలుదేరి వెళ్తారు. అనంతరం లాస్‌పేటలో బిజెపి ప్రతినిధులతో సమావేశం అయ్యాక విమానాశ్రయానికి తిరిగివస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు విమనాశ్రయంలో పుదుచ్చేరి మంత్రి వర్గాన్ని కలిసేందుకు ప్రధాని సమయం కేటియించారని సిఎం తెలిపారు. పుదుచ్చేరికి సంబంధించి రావలసిన నిధుల గూర్చి ఈ సందర్భంగా చర్చిస్తామని సిఎం తెలిపారు. ప్రధానమంత్రి ప్రత్యేకరక్షణ అధికారులు మోది పర్యటన సందర్భంగా చేపట్టిన భద్రత ఏర్పాట్లుగురించి సిఎం పుదుచ్చేరి పోలీసు అధికారులతో చర్చించారు. మోది పర్యటించే అన్ని ప్రదేశాలను ప్రధాని ప్రత్యేక రక్షణ విభాగం తమ స్వాధీనంలోకీ తీసుకుంది.

## అగ్ని ప్రమాద బాధితులకు
# పలువురు ఆర్ధిక సహాయం



ఆలమూరు : మండల పరిధి మడికి శివారు చిలకలపాడులో జరిగిన అగ్నిప్రమాదంలో నాగిరెడ్డి కుసుమ సత్యవతి, వీరిశెట్టి నాగసుబ్బ లక్ష్మికి చెందిన తాటియాకుల యిల్లు దగ్ధమై కాలి బూడిద అవడంతో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు.

ఈ ఘటన తెలుసుకున్న మండల కాపు సంఘం అధ్యక్షులు, రాష్ట్ర వైయస్సార్‌సిపి సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్ల ప్రభాకరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి 50 కేజీలు బియ్యం, 10వేలు ఆర్ధిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎ.ఎమ్.సి. ఛైర్మన్ దూలం రామలింగేశ్వరరావు, ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు చల్లా సత్యనారాయణ (నానాజీ), చల్లా భూషణం, చిన్నం హరిబాబు, సామంతుల నాని, కొమ్మిశెట్టి తాతారావు, చిన్నం చిన్న, చల్లా ప్రభాకరరావు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అలాగే సంఘటన జరిగిన వెంటనే ఆర్.ఐ. జానకిరాఘవ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వం నుండి తక్షణ సహాయం ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీలు బియ్యం అందజేసారు. గ్రామ టి.డి.పి. అధ్యక్షులు దొండపాటి సుబ్బ రాజు రూ. 6 వేలు, టిడిపి యువనాయకులు కొత్తపల్లి నగేష్ రూ.5వేలు ఆర్ధిక సహాయం అందజేసారు.

## శరవేగంగా దివ్యాంగుల వివరాల నమోదు

రావికమతం : సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి శివరాంప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని దివ్యాంగుల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసే కార్యక్రమం మండలంలో శరవేగంగా జరుగుతోంది. సిఆర్పీ, ఐఈఆర్టీ టీచర్లు ఒక్కో స్కూల్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల సమగ్ర వివరాలు ఆ యాప్‌లో పొందుపరుస్తున్నారు. కొత్తకోటలో ఇప్పటికి 25 మంది వివరాలను పొందుపర్చామని ఈ సందర్భంగా ఐఈఆర్టీ మహాలక్ష్మినాయుడు, సీఆర్పీ శ్రీనివాసరావు, హెచ్‌ఎం మాధవి తెలిపారు. ఒక్కో విద్యార్థికి సంబంధించి 21 రకాల వివరాలను నమోదు చేయాల్సి వస్తోందని, మండలంలో ఇప్పటికి 140 మంది దివ్యాంగుల వివరాలను పొందుపరచామని వారు తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితో ఉత్తమ ఉత్తీర్ణత

తాళ్లరేవు : ప్రతీవిద్యార్థి క్రమశిక్షణతో గురువులు చెప్పిన ప్రణాళికను పాటిస్తే విజయం తథ్యం అని అపర విద్యా ఎడ్యుకేషనల్ అకాడమి అధినేత శీలం రవికుమార్ అన్నారు. ఇంజరం జడ్‌పి ఉన్నతపాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు విడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. కరుణ, శీలం రవికుమార్ మాట్లాడారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్న నేపధ్యంలో విద్యార్థులంతా క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే ఉత్తమ ఉత్తీర్ణత సాధ్యం అవుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రిని అందచేశారు. విద్యార్థులంతా ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి లంకె చంద్రవతి, ఉపాధ్యాయులు ఎస్. సత్య నారాయణ, సుజనా, రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెూమియో వైద్యసేవలు

విశాఖపట్నం : ప్రతీ నెల ఆఖరు ఆదివారం "స్ఫూర్తి" స్వచ్ఛంద సేవా సంస్థ వారు అందిస్తున్న ఉచిత వైద్య సేవలో భాగంగా ఈరోజు పెందుర్తి, సరిపల్లి గ్రామంలో ఉన్న స్ఫూర్తి సేవా సదన్ భవనంలో ఉదయం 9 .30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత హెూమియో వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ శిబిరానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.వి.భాస్కర్ హాజరై రోగులను పరీక్షించి తగు సలహాలిచ్చెదరు. సేవా సంస్థవారు రోగికి కావలసిన మందులను ఉచితంగా అందచేస్తారని ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సేవాసంస్థ కార్యనిర్వాహక ధర్మకర్త నీలి జగదీశ్ కోరుతున్నారు.

## నిధులు లేక నిలిచిపోయిన నిర్మాణాం

పెద్దాపురం : మండలంలోని పులిమేరు గ్రామంలోగల నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిధులు లేక ఆగిపోయింది. సుమారు రూ. 1.80 కోట్లతో చేపట్టిన నిర్మాణం రూ. 1 కోటి వరకు వ్యయం చేసారు. అయినా మొదటి అంతస్తు ఫ్లోరింగు మొదలగు పనులు చేయవలసి ఉండడంతో వాటికి మరల రూ. 80 లక్షలు మంజూరు కావలసిఉంది. లోపలి భాగంలో పలు సదుపాయాలు చేయవలసిఉంది. పనులు ఆగిపోవడంతో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. నిర్మాణం తక్షణం పూర్తిచేసి వైద్యసేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాండ్రకోటలో పులగరగల జాతర

పెద్దాపురం : పెద్దాపురం మండల కాండ్రకోట గ్రామంలో నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఈ నెల పులగరగల జాతర నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఇఓ పులినారాయణమూర్తి తెలిపారు. మార్చి 16 నుండి నూకాలమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకొని కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆలమూరు : మండల పరిధి మడికి కూరగాయల మార్కెట్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలలోకి వెళితే పశ్చిమగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, చెరుకుమిల్లి గ్రామానికి చెందిన బాదం సుబ్రహ్మణ్యం (35సం॥లు) కాలువవైపు రోడ్డు నుండి కూరగాయల మార్కెట్‌వైపు రోడ్డు దాటుతుండగా విశాఖపట్టణం నుండి రావులపాలెం వైపు వెళుతున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. ఆలమూరు ఎస్.ఐ. పి.దొరరాజు కేసు నమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## పవర్ ట్రిల్లర్లు పంపిణీ

కొయ్యూరు : మండల కేంద్రంలోని అగ్రికల్చర్ కార్యాలయంలో లబ్ధిదారులకు పవర్ ట్రిల్లర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఒ విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో వ్యవసాయ పరికరాలు అందించాలన్న లక్ష్యం అనే ఈ పవర్ ట్రిల్లర్లు పంపిణీ చేస్తున్నామని ఈ పవర్ ట్రిల్లర్‌కు ఒక్కొ దానికి రూ.1,76,083 అవుతుందన్నారు. దీనిని సబ్సిడి రూ.1.05లక్షలు ఉంటుందన్నారు. మండలంలో 639 మట్టి నమూనా తీసి పైకి పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు పాల్గొన్నారు.

## రహస్యంగా లూలూ కన్వెన్షన్ సెంటర్ శంకుస్థాపన - సిగ్గుసిగ్గు
# శంకుస్థాపన జరిగినా ఉద్యమం కొనసాగిస్తాం
### - సిపిఐ (మార్క్సిస్టు) కార్యదర్శి బి.గంగారావు



విశాఖపట్నం : ప్రతిపక్షపార్టీల పోరాటానికి బయపడి అత్యంత రాహస్యంగా లూలూ కన్వెన్షన్ సెంటర్‌కు చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం సిగ్గుచేటు. లూలూ మాల్ ఒప్పందం పెద్ద కుంభకోణం. ఈ ఒప్పందంలో ఎటువంటి పారదర్శకత లేదు. పైపెచ్చు అక్రమకేసుల్లో ఇరుక్కున్న లూలూ సంస్థ గురించి ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి తెగ పొగడటం సిగ్గుమాలిన పని, ఈ కన్వెక్షన్ మాల్ వల్ల ప్రయోజనం కన్నా విశాఖకు చాలా నష్టం జరుగుతుంది. వేలాది వ్యాపార,వాణిజ్య సంస్థలు మూతపడతాయి. వేలాదిమంది నిరుద్యోగు లౌతారు. భూగర్భ మంచినీటి వ్యవస్థ నాశనం అవుతుంది. ఆర్‌కె బీచ్ ప్రాంతం తీవ్ర కలుషితం అవుతుంది. ఇటువంటి దానిని 'అభివృద్ధికి' తార్కాణంగా కీర్తించడం అంటే, సర్వం లూలూకి దోచిపెట్టడమే, లూలూ కన్వెన్షన్ అక్రమాలపై ఉద్యమాన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రతరం చేస్తాయని సిపిఐ (మార్క్సిస్టు) కార్యదర్శి బి.గంగారావు తెలిపారు.

# బిపిఎల్ జాబితా స్థితిగతులపై సర్వే

యానాం : పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేయనున్న ఉచిత బియ్యాన్ని తెలుపురేషన్ కార్డుగల పేదలకు, అంత్యోదయ కార్డు గల నిరుపేదలకు పరిమితం చేస్తు పుదుచ్చేరి ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకొంది. ఈ నేపధ్యంలో బిపిఎల్ జాబితాలో ఉన్న లబ్ధిదారుల స్థితిగతులను సమీక్షించడానికీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రతీనెల 3.3 లక్షల రేషన్‌కార్డులకు బియ్యం ఉచిత పంపిణీకి రూ. 20 కోట్లు ఖర్చుచేస్తున్న ప్రభుత్వం గతంలో చేసిన అప్పులకు వడ్డీలతో పాటు బాకీ చెల్లించవలసిన నేపధ్యంలో ఖర్చు తగ్గించుకోవడంతోపాటు పన్నుల పెంపును జరుపుతున్న విషయం తెలిసిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారు (ఎపిఎల్) 1.74 లక్షలు, 1.56 లక్షలు (బిపిఎల్) ఉండగా ప్రస్తుత జాబితాలో 22 వేల మంది అనర్హులు బిపిఎల్ ఉన్నట్లు ప్రభుత్వం నిర్ధారించింది. పుదుచ్చేరికి సంబంధించి ఈ జాబితాను రేషన్ దుకాణాల నోటీసు బోర్డులలో ప్రకటిస్తున్నట్లు పేర్కొన్న పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ ఆర్ ప్రియదర్శిని యానాంలో బిపిఎల్ అనర్హులను, ఎపిఎల్ అర్హులను గుర్తించడానికి సర్వేచేయాలని ఆదేశించారు. పరిశీలన పూర్తిచేసి జాబితాను సమర్పించినట్లు అయితే అనర్హుల వివరాలను ప్రభుత్వం దుకాణాలవారీగా ప్రకటిస్తుంది. తరువాత అభ్యంతరాలు వాటిపై పునః విచరణ జరిపేలా ప్రణాళిక సిద్ధంచేశారు.

# చట్టాలపట్ల అవగాహన కలిగి వుండాలి
### - మేజిస్ట్రేట్ దివ్య




ఆలమూరు : చట్టాల పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వి.దివ్య అన్నారు. మండల పరిధి కలవచర్ల గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ గానుగుల కృష్ణార్జునరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ దివ్య మాట్లాడుతూ న్యాయం అందరికీ ఒక్కటే అని, పేదవారికి ఒక న్యాయం, ఉన్నవారికి ఒక న్యాయం వుండదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఆస్థి పంపకాలు, లోక్ అదాలత్, నోట్లపై చట్టం, మహిళా చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కె.రాజారత్నం, గుణ్ణం వీరవెంకట సత్యనారాయణ, మాతా మహేశ్వరరావు, వేమగరి నరసింహమూర్తి, గానుగుల శేషారావు, ఎలక్ట్రికల్ ఏఈ జి.వి.ఆచారి, ఉపసర్పంచ్ కుడిపూడి లోవ సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలలో ఘనంగా కిరణ్‌కుమార్ జన్మదిన వేడుకలు


అమలాపురం : అమలాపురం భూపయ్య అగ్రహారంలో గల లూయి అంధుల పాఠశాలలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పుట్టిన రోజు కేక్‌ను కిరణ్‌కుమార్ కట్ చేసారు. అనంతరం పాఠశాలకు 25 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి సభ్యులు సభ్యులు సంసాని వెంకటరత్నకుమార్, పట్నాల వెంకటరమణ మల్లిఖార్జునరావు, వాసంశెట్టి శ్రీనివాసరావు, యనమదల కరుణాకర్, పట్నాల సత్తిబాబు, ర్యాలీ భీమ శంకరం, అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాలయం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**జడ్‌పి హైస్కూల్‌లో...** అమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోనసీమ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కిరణ్‌కుమార్ బర్త్‌డే కేక్‌ను కట్ చేసారు. అనంతరం ఫుట్‌బాల్ క్రీడాకారులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిఇటి ఉమా, వీర్రాజు, కొత్తపల్లి శేఖర్, బుజ్జి, రెడ్డి నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రవీంద్ర భారతి పాఠశాల వార్షికోత్సవం
### సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు




విశాఖపట్నం : విద్యార్థులే దేశ భవిష్యత్ అని రవీంద్ర భారతి పాఠశాలల నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్.వెంకటేష్ అన్నారు. శనివారం సాయంత్రం సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో నిర్వహించిన రవీంద్ర భారతి పాఠశాల ద్వారకానగర్,డాబాగార్డెన్స్ శాఖల వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ మూర్తిమంత వికాసానికి దోహదపడే విద్యా విధానాన్ని రవీంద్ర భారతి విద్యాసంస్థలు అందిస్తున్నాయన్నారు. దేశం ఆర్థికంగా, మేధో, సాంకేతికంగా ముందుండాలని, దీనికి విద్యార్థులే వెన్నెముకగా నిలుస్తారన్నారు. నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు.

ఉత్తరాంధ్ర డీన్ జి.ఆర్ వసంత మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటూ భవిష్యత్ ప్రణాళికతో సాగాలని సూచించారు. బహుముఖ ప్రజ్ఞాశీలురుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యతను రవీంద్ర భారతి విద్యాసంస్థలు చేపట్టాయన్నారు. పాఠశాల స్థాయిలో నాసా విద్యా విధానాన్ని పరిచయం చేసిన తొలి పాఠశాలగా రవీంద్ర భారతి నిలుస్తుందన్నారు. పాఠశాల డీన్ ఎన్.రవి ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత ఆశయంతో అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధాన ఆచార్యురాలు ఎన్.వి రమణి మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే జ్ఞానాన్ని సముపార్చించు కోవడం, క్రమశిక్షణతో సాగడం ఎంతో అవసరమన్నారు. అంతర్గత నైపుణ్యాలను వెలికితీస్తూ ప్రాచీన విలువలను జోడిస్తూ అధునాతన విద్యను అందించడం జరుగుతోందన్నారు. డాబాగార్డెన్స్ శాఖ ప్రధాన ఆచార్యులు శాంతి మాట్లాడుతూ విద్యావిధానంలో వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుంటూ నిపుణుల భోధనతో విద్యార్థులను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు.

ప్రతిభావంతులైన పాఠశాల పూర్వవిద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. విద్యార్థులు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యతో సమానంగా సాంస్కృతిక పటిమను ప్రదర్శించి విద్యార్థులు అందరి మనసులను దోచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతిభద్రతలతోపాటు...ఆరోగ్య రక్షణ
### - ఎఎస్పీ అజిత్ వేజేండ్ల
### అంధత్వ నివారణలకు కిరణ్ కృషి మరువలేనిది



కాకినాడ : గిరిజన ప్రాంతంలో శాంతిభద్రతలు పరిరక్షణ ఎంత ముఖ్యమో వారిని ఆరోగ్య పరంగా రక్షణ కల్పించడం ప్రాధాన లక్ష్యంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని రంపచోడవరం అడిషనల్ ఎస్పీ అజిత్ వేజేండ్ల పేర్కొన్నారు. ఏజెన్సీలో శాంతిభద్రతల పరిరక్షణతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ కూడా ఒక భాగంగా పనిచేయాని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ విశాల్ గున్ని సూచించడంతో మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పెనుమర్తి కిరణ్ కంటి ఆసుపత్రి ఆవరణలో కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేసుకున్న 30 మంది గిరిజనులను సందర్శించి పరామర్శించారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 7న నిర్వహించిన పోలీసు మెగా మెడికల్ క్యాంపులో గుర్తించి గిరిజనులకు అంధత్వ నివారణ శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి నిర్వాహకు సంకురాత్రి చంద్రశేఖర్ సహాయసహకారాలు మరువలేనివన్నారు. గిరిజన ప్రాంతాలైన అడ్డతీగల, వై.రామవరం, గంగవరం, రాజవొమ్మంగి, రంపచోడవరం, దేవిపట్నం, మండలపరిది గిరిజనులకు సంకురాత్రి ఫౌండేషన్ (కిరణ్ కంటి ఆసుపత్రి)తో పాటు జియస్‌ఎల్, రాజమహేంద్రవరం, రామకృష్ణ మిషన్‌కు చెందిన వైద్యులు కంటి, గుండె, ఊపిరితిత్తులు, స్త్రీల సంబధిత వ్యాదులు ఎముకలు, మరియు నరాలు, దంత, చర్మ, చిన్నపిల్లలు, ఇఎన్‌టి తదితర వ్యాధులను పరీక్షించి వారికి శ్రీసుంకర ఫౌండేషన్‌చే ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మురళీ కృష్ణ, అడ్డతీగల, వైరామవరం ఎస్సైలు వై.గణేష్‌కుమార్, ఎన్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐఐ సదస్సులో తొలి ఎంవోయూ ముఖ్యాంశాలు



ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్, సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్, ఆటోమోటివ్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మధ్య జాయింట్ ఎంఓయు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్, పరిశ్రమల మంత్రి, సురేశ్ ప్రభు సమక్షంలో సంతకాలు. ఆంధ్రప్రదేశ్ ఆటోమోటివ్, ఆటో కాంపొనెంట్స్ రంగంలో అద్భుతమైన వృద్ధిని సాధించింది. గత మూడేళ్లలో 3.7 బిలియన్



డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ జాయింట్ ఎంఓయూతో ఆటోమొబైల్, ఆటో విడిభాగాల విభాగంలో ఏపీని మరింత బలోపేతం చేస్తుందని అంచనా.

**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగం ముఖ్యాంశాలు:** విద్యుత్ సంస్కరణలను నేను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించాను ఇప్పుడు రెండోతరం విద్యుత్ సంస్కరణలను తీసుకొచ్చాను సౌరవిద్యుత్తు పవన విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నాం విద్యుత్తును నిల్వచేసే పద్ధతులను తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాం విశాఖ క్లీన్ సిటీ, గ్రీన్ సిటీ. ఓ వైపు సముద్రం, మరోవైపు కొండలతో ఎంతో అందమైన ప్రదేశం అందమైన సూర్యోదయం చూడాలంటే ఇక్కడికి రండి అన్ని ప్రదేశాలు చూడండి. ఇక్కడి వంటకాల




రుచులను ఆస్వాదించండి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత్ ఎంతో మేలుగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ప్రథమం ఆంధ్రప్రదేశ్ వరుసగా రెండేళ్లుగా దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీకి వరల్డ్ బ్యాంక్ ఫస్ట్ ర్యాంక్ ఇచ్చింది. ప్రభుత్వ పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్దఎత్తున వినియోగిస్తున్నాం ఏపీలో రియల్ టైమ్ గవర్నెన్స్ సమర్ధంగా వుంది. అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే భావనపాడు భారతదేశంలోనే అత్యుత్తమ నౌకాశ్రయంగా రూపుదిద్దుకుంటుందనే నమ్మకం వుంది మీరు ఇక్కడ పరిశ్రమలు పెడితే ఎటువంటి ఆటంకాలూ లేవు

వెంటనే భూమి ఇస్తాం. నీరిస్తాం. అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తాం నైపుణ్యం కలిగిన మానవ వనరులను నేను సమకూర్చగలను ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచే వారందరికీ నేను అభయం ఇస్తున్నాను, అన్ని మౌలిక వసతులు కల్పించాం, నీరు, విద్యుత్‌కు లోటు లేకుండా చేశాం, రైల్వే-రోడ్డు రవాణా వ్యవస్థ పటిష్టంగా వుంది ఫైబర్ గ్రిడ్ ద్వారా 1.5 లక్షల మందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే సామర్థ్యాన్ని సాధించాం రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నేరుగా పర్యవేక్షించే సాంకేతికతను అందిపుచ్చుకున్నాం.

రెండో విడత విద్యుత్ సంస్కరణలు తీసుకువస్తున్నాం, భవిష్యత్‌లో విద్యుత్ ధరలు పెంచకపోగా తగ్గిస్తామని చెబుతున్నాం. ఒక్క ఫోన్ కాల్ చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తాం, 21 రోజుల్లో పరిశ్రమల స్థాపనకు సంబంధించి అన్ని అనుమతులు ఇస్తాం

ఎవరైనా సూర్యుని చూడాలంటే ఏపీకి రావాల్సిందే.

రాబోయే కాలంలో ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా మార్చడానికి సీఐఐ మాకు మంచి భాగస్వామిగా నిలుస్తోంది పెట్టుబడుల ప్రక్రియ సరళంగా వుండాలన్నదే నా ప్రభుత్వ ఆలోచన టెక్నాలజీలో, ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఇండియా స్ట్రాంగ్‌గా వుండటం మనకు అడ్వాంటేజ్ ప్రపంచం భారత్ వైపు చూడాలి. భారత్ వచ్చినవారు ఏపీ వైపు చూడాలి, అదే నా ఆకాంక్ష ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచంలోనే టాప్ 5 స్థానాల్లో వుండాలన్నదే ధ్యేయం

హైదరాబాద్ నాలేడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దినట్టే కొత్త రాష్ట్రాన్ని పోర్టు ఆధారిత ఎకానమీగా మార్చుతాను

**ఏడాది వ్యవధిలోనే రెండు నదులను అనుసంధానం చేశాం.**

విద్యుత్‌లో ఏపీకి తిరుగులేదు.

నా దగ్గర డబ్బు లేదు, రాజధాని మాత్రం నిర్మించాలి, నాతో కలిసి రండని రైతులను అడిగాను, ల్యాండ్ పూలింగ్ ఆలోచన మెచ్చి రైతులు ముందుకొచ్చారు, ఇది అపూర్వం.

రాజధాని అంటే పాలనానగరంగానే కాకుండా ప్రపంచంలోని 5 ఉత్తమ నగరాల్లో ఒకటిగా నిర్మించడానికే నేను అన్ని దేశాలు తిరిగాను.

ఈ శతాబ్దంలోనే గొప్ప నగరాన్ని నిర్మించుకునే కృషిలో మీరు కూడా భాగస్వాములు కావాలి. గ్యాస్, ఆయిల్ నిక్షేపాలతో ఏపీ సంపన్న రాష్ట్రంగా మారడం ఖాయం

ఇక్యరాజ్యసమితి సుస్థిర వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి సాధిస్తున్నాం.

సంతోషాన్ని సూచికగా తీసుకుని కుటుంబ వికాసంతో సమాజ అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నాం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచంలోనే టాప్ 15 స్థానాల్లో నిలవాలని ఈసారి బెంచ్ మార్కుగా పెట్టుకున్నాం.వ్యవసాయరంగంలో అద్భుత ఫలితాలు సాధించాం ఇప్పుడు పరిశ్రమలు, సేవలరంగంపై దృష్టి పెట్టాం కేంద్రం సహకారంతో ఏపీలో రెండు పారిశ్రామిక క్యారిడార్లు అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ-చెన్నయ్, చెన్నయ్-బెంగళూర్ పారిశ్రామిక కారిడార్లు తీసుకొస్తున్నాం. కోస్టల్ ఎంప్లాయిమెంట్ జోన్ అభివృద్ధి చేస్తున్నాం. గత మూడున్నరేళ్లుగా 1946 ఎంవోయూలు జరిగాయి. వాటి విలువ రూ.13 లక్షల 54 వేల కోట్లు. అవి సాకారమైతే 31 లక్షల ఉద్యోగాలు వస్తాయి. జరిగిన ఒప్పందాల్లో 59శాతం వాస్తవరూపం దాలుస్తున్నాయి. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన., రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధన లక్ష్యంగా పనిచేస్తున్నాం.

మూడోసారి విశాఖలో భాగస్వామ్య సదస్సు నిర్వహించుకోవడం సంతోషదాయకం.

ప్రతి ఏడాది భాగస్వామ్య సదస్సు విశాఖలోనే నిర్వహించాలని కోరుతున్నాను.

సీఐఐ ఇంతవరకు 23 ఈవెంట్లను నిర్వహిస్తే అందులో ఏపీలోనే 7 సదస్సులను నిర్వహించాం. 60 దేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొంటున్నారు. విదేశీ ప్రతినిధులు 230 మంది వచ్చారు.

2500 మంది పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొనడం విశేషం. గత ఏడాది కంటే ఈ ఏడాది స్పందన ఇంకా బాగుంది. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఏరో స్పేస్, టెక్స్‌టైల్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ తదితర రంగాలలో ఎంవోయూలు జరగబోతున్నాయి. పర్యాటక రంగం నుంచి 49 అవగాహన ఒప్పందాలు

రూ. 8 వేల కోట్ల విలువగల ప్రాజెక్టులకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు

ఒప్పందాల ద్వారా ప్రత్యక్షంగా 32 వేల మందికి ఉపాధి సీఎం చేతుల మీదుగా ఒప్పందాల మార్పిడి

**: గౌతమ్ అదాని ప్రసంగం ముఖ్యాంశాలు:**

ఇంతవరకు దేశంలో గుజరాత్ వాసులే బెస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఉన్నారు.

చంద్రబాబు మార్గదర్శకంలో త్వరలోనే తెలుగువారు అగ్రగణ్యులు కాబోతున్నారు.

ప్రపంచంలో ఉత్తమ ఎంటర్ప్రెన్యూర్లుగా తెలుగువారు ఎదగడానికి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక స్వరూపం కూడా సహకరిస్తుంది. తీర ప్రాంతం, సహజ వనరులు ఇక్కడ పుష్కలంగా ఉన్నాయి. అంతకు మించి సమర్ధమైన నాయకత్వం ఉంది. మా సమర్థతపై నమ్మకంతో మాకు అప్పగించిన భావనపాడు పోర్టును ప్రపంచంలోని పెద్ద, ఉత్తమ పోర్టులలో ఒకటిగా అభివృద్ధి చేస్తాం. కేంద్ర ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్




ప్రమోషన్ కార్యదర్శి రమేశ్ అభిషేక్ ప్రసంగం ముఖ్యాంశాలు: ల డైనమిక్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ డైనమిక్ లీడర్ షిప్‌తో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది.

ఇక్కడ పారిశ్రామిక అవసరాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన శరవేగంగా జరుగుతోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ఏపీ చాలా కష్టపడి పనిచేస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో తొలి ఎంవోయూ. ఆటోమోటీవ్ అండ్ ఆటో కాంపోనెంట్ ఇండస్ట్రీస్‌పై ఈసీఎంఏతో ఏపీ ఈడీబీ అవగాహన ఒప్పందం.

**కేంద్రమంత్రి సురేశ్ ప్రభు ప్రసంగం ముఖ్యాంశాలు:**

నేను కేవలం కేంద్ర మంత్రిగానే కాదు, ఏపీ తరపున పార్లమెంటు ప్రతినిధిగా వచ్చా.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో ఒక కొత్త ఆంధ్రప్రదేశ్‌ను సాధిస్తాం. రాష్ట్రానికి అన్నివిధాలుగా కేంద్రం అండగా ఉంటుంది. అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ బలమైన రాష్ట్రంగా ఎదుగుతుంది. ఆటో మొబైల్ మేకర్స్, ఆటో కంపోనెంట్ మేకర్స్ మధ్య ముఖ్యమైన ఒప్పందం ఇప్పుడు జరిగింది. తూర్పు తీరంలో అతిపెద్ద ఆటో హబ్ రూపొందుకుంటోంది. భవిష్యత్‌లో ప్రముఖ కార్లు ఏపీ నుంచే తయారవుతాయి. మేకిన్ ఆంధ్రప్రదేశ్ కేవలం తయారీ రంగమే కాకుండా డిజైన్ రంగంలోనూ రాణించాలి. డిజైన్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తాం.ఏపీని కేవలం పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగానే కాకుండా పూర్తిస్థాయి ఉద్యోగ కల్పన అందించిన రాష్ట్రంగా చూడాలని అభిలషిస్తున్నాం.తూర్పుతీరంలో అతిపెద్ద ఆటో కాంపొనెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రం అనుకుంటే, అది ఆంధ్రప్రదేశ్‌లోనే నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. మేకిన్ ఆంధ్రప్రదేశ్ కాదు. డిజైన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అని అంటున్నాను.





మొదటి పేజీ తరువాయి

## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం

సదస్సుకు వరుసగా మూడోసారి విశాఖ వేదిక అయింది.

ఏపీని 2022 నాటికి దేశంలో మూడో స్థానంలో... 2029 నాటికి అగ్రస్థానంలో నిలపాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

శనివారం విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం కీలకోపన్యాసం చేశారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానమని. రాష్ట్రంలో మూడోసారి సీఐఐ సదస్సు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. గతేడాది కంటే ఈసారి స్పందన బాగుందని చంద్రబాబు అన్నారు. ఏపీలో శాశ్వత కన్వెన్షన్ సెంటర్, షాపింగ్ మాల్స్, హోటళ్లు ఏర్పాటు, రాష్ట్రంలో భారీగా విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని, ఈసారి రాష్ట్రంలో 13.8 శాతం లోటు వర్షపాతం నమోదన్నారు. వ్యవసాయంలో గణనీయ వృద్ధిరేటు సాధిస్తున్నామని,

నీటి నిర్వహణ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని చంద్రబాబు వివరించారు. 2022 నాటికి దేశంలో మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్‌ను నిలపడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు.

చంద్రబాబు నాయుడు కీలకోపన్యాసం

మూడో సారి విశాఖలో భాగస్వామ్య సదస్సు జరగడం సంతోషం కలిగించిందన్నారు. దీని తర్వాత ప్రతి సంవత్సరం మీ అందరూ ఇక్కడకు వస్తారని అక్కడి ప్రతినిధులను ఉద్దేశిస్తూ అన్నారు. ఈ సమావేశం జరిగేటప్పుడే ఇక్కడ శాశ్వత కన్వెన్షన్ సెంటర్ నెలకొల్పడానికి సంబంధించి శంకుస్థాపన జరుగుతుందోన్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ 23 మీటింగుల్లో ఏపీలోనే 7 భాగస్వామ్య సదస్సులు జరిగాయని చెప్పారన్న విషయాన్ని గుర్తు చేశారు.

విదేశీ ప్రతినిధులు 230 మంది పాల్గొంటున్నట్లు చంద్రబాబు వివరించారు. విదేశీ వ్యాపార ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ వ్యాపారానికి ఒక మంచి గమ్య స్థానం అని చెప్పడం సంతోషం కలిగించిందన్నారు. ఈ రకమైన పెట్టుబడుల సమావేశాల కారణంగా వ్యాపార, వాణిజ్య సమస్యలు గుర్తించడానికి వీలవుతుందన్నారు. అంతే కాకుండా ఆయా రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించడానికి అవకాశం లభిస్తుందన్నారు.

ఇప్పటికే ఏపీ పెద్ద సంఖ్యలో ఎఫ్‌డీఐలు ఆకర్షించిందని చెప్పారు. 10 ప్లీనరీ సమావేశాలు, జపాన్, దక్షిణ కొరియా దేశాల పెట్టుబడి చర్చలు సాగుతాయన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కారణంగా ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు వివిధ దేశాల పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. ఈ 3 రోజుల్లో ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, టెక్స టైల్స్, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు సంబంధించిన పెట్టుబడి సమావేశాలు జరుగుతాయని చంద్రబాబు వెల్లడించారు.

## సామాన్యుడికి చేరువలో సాంకేతికత

విధానాలు చాలా అనుకూలంగా ఉన్నాయని, పారిశ్రామిక భారత్‌ను నిర్మించడంలో కేంద్రానికి ఏపీ బాగా సహకరిస్తుందని చెప్పారు. సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేసేందుకు దేశంలో కృషి జరుగుతోందన్న ఆయన.. విద్యా రంగంపై ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక దృష్టిసారించిందని, పెద్దమొత్తంలో ఇంజినీరింగ్ కళాశాలలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలో ఏటా ఐఐటీ, బిట్స్ వంటి కళాశాలలు పెరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు ఊపందుకుంటున్నాయని, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. జాతి నిర్మాణంలో అంతా భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. భావనపాడులో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి ఏపీతో ఒప్పందం కుదుర్చుకుంటున్నట్టు ప్రకటించారు. సౌర విద్యుత్‌లో ఏపీ చాలా ప్రగతి సాధించిందని ప్రశంసించారు. ఈ రంగంలోనూ తమ సంస్థ రూ.1000 కోట్ల మేర పెట్టుబడులు పెట్టాలని భావిస్తోందని వెల్లడించారు.పోర్టు నిర్మాణానికి మరో రూ.8వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించినట్టు ఆదానీ తెలిపారు.

ఏపీతో సీఐఐది బలమైన బంధం: శోభనా కామినేని

భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య బలమైన బంధం ఉందని సీఐఐ అధ్యక్షురాలు శోభనా కామినేని అన్నారు. అంతర్జాతీయంగా, దేశీయంగా ఆర్థిక పరిస్థితులు వేగంగా మారుతున్నాయని, వృద్ధిచెందుతున్న ఆర్థిక వ్యవస్థలైన ఉత్పత్తికి అనుగుణంగా మార్పులు జరుగుతున్నాయని తెలిపారు. విలువల జోడింపుతో పాటు నాలుగో పారిశ్రామిక విప్లవం ఊపందుకుందని పేర్కొన్నారు. 2025 నాటికి భారత్ 5 ట్రిలియన్ డాలర్ల దేశంగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి కొత్త తరహా పారిశ్రామిక పరిస్థితులు వస్తున్నాయని, యువ పారిశ్రామికవేత్తలు ఉద్యోగ కల్పనకు ముందుకొస్తున్నారని తెలిపారు. ఇందుకు ప్రభుత్వాలు కూడా సహకారాన్ని అందిస్తున్నాయని చెప్పారు. పరిశ్రమలు, విద్యా సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తోందని ప్రశంసించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలముందుకు తెస్తోందన్నారు. సీఎం చంద్రబాబు దావోస్‌లో ఐటీ టెక్ నిపుణుడిగా రాష్ట్రంలోని అవకాశాలపై వివరించారని ఆమె గుర్తుచేశారు.






## విశాఖపట్నంలో ఎపిఐఐసి గ్రౌండ్స్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దేశ విదేశీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మంత్రులు, ఎంపీలు,






























# డిజిటల్ మార్కెటింగ్‌తో యువతకు ఉపాధి

**డిజిఫెర్‌ఫార్మ్ దేశంలోనే నెంబర్ వన్‌గా గుర్తింపు**
**విశాఖలో మొట్టమొదటి డిజిటల్ మార్కెటింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం**
**బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ క్రికెటర్ జహీర్‌ఖాన్**
**డిజిఫెర్‌ఫార్మ్ బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం : ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో డిజిఫెర్‌ఫార్మ్ సంస్థను విశాఖలో ప్రారంభించి యువతీయువకులకు డిజిటల్ మార్కెటింగ్‌లో మెళుకువలు నేర్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న డిజిఫెర్‌ఫార్మ్ వారి సేవలు నగరంలోని ప్రతీ ఒక్కరు వినియోగించుకోవలసిందిగా రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం ద్వారాకానగర్ 5వ లైనులోని డిజిఫెర్‌ఫార్మ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్థానిక విద్యార్థులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు ఈ డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన కల్పిస్తూ ఆయా రంగాలలో ట్రైనింగ్ ఇస్తూ ఎంతో మంది ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవాలని ఆయన అన్నారు. ఎ.పి. సి.ఎం. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా తిర్చిదిద్దేందుకు నూతన ప్రాణాళికలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిజిఫెర్‌ఫార్మ్ కో-ఫౌండర్ వైభవ్‌వత్స్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతర్జాల వాడకం విపరీతంగా పెరిగిపొయిందన్నారు.




దేశంలోనే నెంబర్‌వన్ ట్రైనింగ్ సెంటరుగా గుర్తింపు పోందిన డిజిఫెర్‌ఫార్మ్ డిజిట్ మార్కెటింగ్ ట్రైనింగ్ సెంటర్ విశాఖలో నేడు ప్రారంభించామన్నారు.దీని ద్వారా సుమారు 18 లక్షల మంది డిజిటల్ మార్కెటింగ్‌లో నైపుణ్యం గల యువతి, యువకులకు అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఏషియాలో ఉత్తమ ట్రైనింగ్ సెంటరు అవార్డును అందుకున్న ఘనత డిజిఫెర్‌ఫార్మ్‌కే దక్కిందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ సెంటర్ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్‌లో అంతర్జాల వాడకం తప్పనిసరిగా ఉంటుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కలలు గన్న సంకేతికత, డిజిటల్ పరిజ్ఞానంతో ఈ సెంటరును ప్రారంభించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ సెంటర్ మేనేజరు డి.వి.యస్. రవికిషోర్, సెంటర్ ఆపరేషన్ ఇన్‌చార్జ్ కె.యస్.ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గోన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష జయప్రదం చేయండి

విజయనగరం : విజయనగరం కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రుల ఆత్మ గౌరవ దీక్ష కార్యక్రమం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యడ్ల ఆదిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు నినాదంతో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అన్ని అంశాలు రాష్ట్రానికి ఇవ్వాలన్న డిమాండ్‌తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

## మార్చి 4న
# జి ప్లస్3 హౌసింగ్ పథకానికి భూమి పూజ


మాట్లాడుతున్న వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం : మార్చి 4న జిప్లస్3 హౌసింగ్ పథకానికి రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు భూమిపూజ చేస్తున్నట్లు నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో జిప్లస్3 హౌసింగ్ పథకానికి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. దీనిపై ఎటువంటి అపోహలు పోవద్దన్నారు. మున్సిపాలిటీలో వార్డులపై వివక్ష చూపడం లేదన్నారు. కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, మంచినీటి సదుపాయం తదితర పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దళితుల సమస్యలు తెలుసుకునేందుకే దళిత తేజం

## ఎంపీపీ సుకల రమణమ్మ


దళిత తేజం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం నీలంపేట గ్రామంలో చంద్రన్న దళిత తేజం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత వాడల్లో తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ దళితుల సమస్యలు, అవసరాలను తెలుసుకొని వాటిని తీర్చేందుకే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, ఎంపిటిసి రాజేశ్వరి, నాయకులు వెంకు నాయుడు, తెలుగు యువత తాతాజీ, టీడీపీ నాయకులు రాయిపెదబాబు, గెడ్డం వీర్రాజు, కొండబాబు, పోలుపర్తి వెంకునాయుడు, కోడి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా
# పాఠశాల వార్షికోత్సవ వేడుకలు...



కంచరపాలెం : క్రీస్తు జయంతి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.. ఆర్. సి. యం పాఠశాలల మేనేజర్ ఆర్చ్ బిషప్ మల్ల వరపు ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. నాణ్యమైన విద్యతో పాటు అన్ని విధాలా విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.. అంకిత భావంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని అన్నారు..పాఠశాల కరస్పాండెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఫాదర్ రత్న కుమార్ మాట్లాడుతూ పాఠశాలను మరింత అభివృద్ధి పదంలో నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు.. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతుల్ని అలరించాయి.. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.. కార్యక్రమంలో ఫాదర్ జక్కాన బాలశౌరి, ప్రధానోపాధ్యాయునిగా సిస్టర్ అవిలా, సెయింట్ ఆంథోనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, సెయింట్ పీటర్స్ ప్రధానోపాధ్యాయులు అప్పలనాయుడు, క్రీస్తు జయంతి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మద్దిలపాలెం తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న ప్రభంజనం ప్రారంభమైందని, త్వరలో సీఎంగా చూడబోతున్నామన్నారు. టీడీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ ఒక సైనికునివలె పాల్గొని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యకర్తలలో స్వర్ణలత, విజయ, కల్యాణ చక్రవర్తి, నీలిమ, కాంతారావు, సత్యనారాయణరాజు, మహేష్, వెంకటేష్ కండువా వేశారు. కార్యక్రమంలో నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి అప్పారావు, గిరిబాబు, ఉమామహేశ్వరరావు, వెంకటలక్ష్మి, అజాం ఆలీ, శ్రీధర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి పై గల శ్రీ సీతారామస్వామి ఆలయంలో
# వార్షిక కళ్యాణమహోత్సవములు

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీ నారసింహ స్వామి అనుబంధ ఆలయం కొండపైన గంగధార వద్ద గల శ్రీ శీతారామస్వామి ఆలయంలో వార్షిక కళ్యాణమహోత్సవములు ఫిబ్రవరి 25 మొదలు కుని మార్చ్ 3 వ తేదీ వరకు ఈ ఉత్సవములు జరగనున్నాయి.

ఈ ఉత్సవము లలో బాగంగా ఫాల్గుణ శుద్ధ ఏకాదశి అనగా 26 వ తేదీ సోమ వారం నాడు సాయంత్రం 6గంటల నుండి స్వామివారి కళ్యాణమహోత్స్వం అత్యంత వైభవంగా ప్రారంభమగును కనుక యావన్మంది భక్తకోటి సింహాచలం గ్రామ ప్రజలూ యావన్మంది పాల్గొని స్వామివారి కళ్యాణము తిలకించి తీర్థప్రసాదములు తీస్కొని స్వామివారి ఆశీర్వాదములు పొందవలెను అని సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్‌చ మరియు ఆలయ ఏఈఓ ఆర్‌విఎస్.ప్రసాద్ లు తెలియ పరిచినారు.

# నేటి నుండి పోలిపల్లి పైడితల్లి జాతర

## - ఏర్పాట్లు పూర్తి - పటిష్ట బందోబస్తు




రాజాం: రాజాం శ్రీశ్రీశ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర ఆదివారం నుండి మూడు రోజుల పాటు జరగనుంది. ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా పేరుగాంచిన పైడితల్లి అమ్మవారి జాతరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. వార్షిక జాతర సందర్భంగా ఆదివారం అమ్మవారికి విశేష పూజలు, విశేష భోగములు, ప్రసాద వినియోగ దర్శనంలు నిర్వహించనున్నారు. సలాది వెంకటరమణ కళాపరిషత్ వారిచే రాత్రికి పౌరాణిక, జానపద, చారిత్రక, కట్‌సీన్లు పోటీలు నిర్వహించబడుతాయి. సోమవారం అమ్మవారికి విశేష పూజలతో పాటు రాత్రికి కురుక్షేత్రం 'పడకసీను' నాటిక ప్రదర్శించబడును. అదేరోజు రాత్రి 10 గంటలకు చింతామణి నాటకం కూడా ప్రదర్శించటానికి ఏర్పాట్లు చేశారు. చివరిరోజు మంగళవారం ఘటోత్సవం నిర్వహించబడును. మేళ తాళములతో ఘటములతో, ఘటోత్సవం కొండంపేట నుంచి ఆలయంలోకి ప్రవేశించుటతో జాతర ముగియనుంది. ఈ మూడురోజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ ఈఓ కోసూరు సర్వేశ్వరరావు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. బొబ్బిలి జంక్షన్ నుంచి అమ్మవారి గుడి వరకు అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ఆకర్షణగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

### సలాది వెంకటరమణ కళాపరిషత్ వారి ప్రత్యేక కార్యక్రమాలు

ప్రతి ఏడాది అమ్మవారి జాతర సందర్భంగా రాజాం సలాది వెంకటరమణ కళాపరిషత్ ఆధ్వర్యంలో మూడురోజులుపాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కళాపరిషత్ అధ్యక్షులు సలాది రామారావు ఆధ్వర్యంలో కళాకారులకు సత్కారాలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం, సోమవారం నాడు పౌరాణిక, సాంఘీక నాటిక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నారు. వెలుగు రామనాయుడుకి అమరపు సత్యన్నారాయణ పురస్కారంను ఈ సందర్భంగా అందించనున్నారు.

# జగమే మాయ షార్టు మూవీకి విశేష స్పందన

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బండారు



పరవాడ:ఇటీవలవిడుదలైనవైపిఆర్ ప్రొడక్షన్స్ యస్ విఆర్ క్రియషన్స్ వారి బ్యానర్ లోరెండోవషార్టుఫిలిమ్ జగమే మాయకు ప్రజలువద్దనుండివిశేషస్పందన లభించింది. స్దానిక శాసన సభ్యులు బండారు ఎడుంది షార్టు ఫిల్మ్‌ను నుచూసినసందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తము చేసారు. ఈకార్యక్రమంలో బండారు అయ్య అప్పలనాయుడు, యలమంచిలి రాజ్ వెంకీ, రెడ్డిగోపి, పైలశ్రీను,చుక్కగోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎరుకునాయుడుపాలెం
# శ్రీ చింతమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట


అమ్మవారి విగ్రహప్రతిష్ఠ శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

సబ్బవరం: మండలంలోని అసకపల్లి పంచాయితీలోని ఎరుకునాయుడుపాలెం గ్రామంలో శనివారం ఘనంగా శ్రీ చింతాలమ్మతల్లి అమ్మవారికి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక హోమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు ఆలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆధ్యాత్మిక భావం అలవర్చుకుని భక్తిభావం పెంపొందించుకోవాలని కోరారు. ఆ తల్లి దయ పొందాలంటే భక్తిభావం తప్పక వుండాలన్నారు. గ్రామ ప్రజలు సహకారంతో పునఃనిర్మాణం చేసిన ఆలయాన్ని చూసి ఆనందించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మ కర్త భరణికాన సాయినాధ్‌రావు, గవర అప్పారావు, ఉప సర్పంచ్ మొల్లి చిన్నారావు, గవర శ్రీనువాసరావు, మార్కెట్ సభ్యులు ఈపు అప్పలరాజు పాల్గొన్నారు.

# పాపాహోమ్‌ను సందర్శించిన రష్యన్ బృందం


పాపాహోం బాలురతో రష్యన్ బృందం చిత్రం

విశాఖపట్నం : నావల్ డాక్‌యార్డుకు ఇంజినీరింగ్ పని మీద విచ్చేసిన రష్యన్ ఇంజినీర్సు పోలీస్ బ్యారెక్స్ క్వార్టర్స్‌లో గల పాపా హోమ్‌ను శనివారం సందర్శించారు. అనంతరం అక్కడ పాపాహోమ్ బాలురతో కలియ తిరిగి వారితో మాట్లాడి వారిని అభినం దించారు. పాపాహోమ్ అధ్యక్షులు పి.సత్య న్నారాయణ పాపాహోమ్ నిర్వహిస్తున్న తీరును పిల్లలను క్రమశిక్షణతో పెంచుతున్న పద్ధతిని వివరించారు. పాపాహోంను నిర్వహిస్తున్న తీరును తెలుసుకొని రష్యన్ ఇంజినీర్లు ప్రశంసించారు. పాపాహోం పిల్లలకు రష్యన్ ఇంజినీర్స్ చాక్లెట్లు, బిస్కెట్లు అందజేసి పాపాహోమ్‌కు ప్రత్యేకంగా 21,500 క్రీడా సామగ్రిని కొనుగోలు చేసేందుకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రష్యన్ ఇంజినీర్స్ వాలేరై వర్చనాంకో, ఎలిహ క్రెయినివ, క్రిగెగ్రి కొలావిన్, అండేరి చిగరేవు, లవనోవ, ఐవన్ కనియన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శారద-రేవంత్‌ల కళ్యాణం

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం శ్రీ శారదా విద్యాలయం అధినేత శ్రీమతి శ్రీ మార్నిడి.సత్య అర్జునరావు,మల్లేశ్వరి దంపతుల ప్రధమ పుత్రిక లక్ష్మీ శారద కళ్యాణ వేడుక శ్రీ శారదా పబ్లిక్ స్కూల్ ఆవరణలో శనివారము భారీ విద్యుత్ అలంకరణ,సినిమా సెట్టింగ్స్ ను తలపించే విధంగా భారీ కళ్యాణ మండపంలో లక్ష్మీ శారద-వెంకట్ రేవంత్ నాయుడు ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణ వేడుకలో వినోదం కోసం కోలాటం, తప్పెడ గుళ్ళు, తీన్ మార్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.వధూవరులకు వధువు తాతయ్య మార్నిడి.రామారావు గారు ఆశీర్వాదము అందజేశారు.ఈ కార్యక్రమంలో వధువు చెల్లెలు హేమ మరియు రాజకీయ ప్రముఖులు, పెద్దలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

విజయనగరం : పూల్‌బాగ్ కాలనీలో నివాసం ఉంటున్న విజయనగరం పట్టణానికి చెందిన దొంతలశెట్టి సౌమిత అనే బాలిక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2 లక్షలు చెక్కును ఆమె తల్లిదండ్రులకు మీసాల గీత అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వీరు ఆర్థికంగా కొంత ఉపశమనం పొందామని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం పట్టణానికి చెందిన మెహమ్మద్ జప్రుల్లా మూత్ర పిండాల వ్యాధితో బాధపడుతూ మరణించిన సందర్భంలో భార్యకు రూ.40వేలు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కును అంద జేశారు. వారు ఈ స ందర్భంగా పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సహాయ సహకారాలను గురించి కొనియాడారు.

# నేడు శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



విశాఖపట్నం : ఇంటిగ్రల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం వారి ఆధ్వర్యంలో టొయోటా కారు షోరూమ్ ఎదురుగా గాయత్రి మెడికల్ కాలెజి ప్రక్కన కొమ్మాది ప్రాంతంలో ఈ నెల 25వ తేదీ ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటలవరకు లోక కళ్యాణార్థం విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ కలియుగ వైకుంతంగా పేరుగాంచిన తిరుమల కొండపైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఏవిధంగా సేవలు నిర్వహించబడతాయో అదేవిధంగా "శ్రీ గోవింద సేవా అర్చక బృందం" వారి ఆధ్వర్యంలో శ్రీ పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో శ్రీ వేంకటేశ్వర వైభవ మహోత్సవ శ్రీ శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నాము. 25వ తేదీ ఉదయం 6 గంటలనుండి 8 గంటలవరకు సుప్రభాత సేవ, తోమలా సేవ, అర్చన, కొలువు, బాలభోగ నివేదన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి. ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు శ్రీవారికి స్నపన మహోత్సవం, పంచామృతములు, సుగంధ ద్రవ్యాలు, అరుదైన మూలికా మిశ్రమ జలాలు, వివిధ రకాల నదీజలాలు, తీర్థ జలాలతో జరుగు అభిషేక సేవ, అలంకరణ, నివేదన, నీరాజన మంత్రపుష్పములు సమర్పించబడును. అదేరోజు సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకు వేద, నాద, సంగీత, సాహిత్య, సంకీర్తన సమ్మేళన సంయోగముతో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడును. ప్రముఖ దివ్యక్షేత్ర ఆలయ ఆగమ పండితులతో పాంచరాత్ర ఆగమ విధానములో పై కార్యక్రమములన్నియు జరుపబడును. తిరుమల శ్రీవారి సాక్షాత్కారం మానసిక దర్శనం, మంగళ నీరాజనం, మహాదాశీర్వచనం జరుగును. కావున విశాఖవాసులు యావన్మంది శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి గోవింద నామస్మరణతో తరించమని కోరుచున్నాము. ఈ విలేకరుల సమావేశంలో ఇంటిగ్రల్ ఎస్టేట్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు గ్రంథి రాజేష్, ఎస్. రమేష్, వి. సుధాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ప్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏస వారి
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633